# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 29, జూన్ 2026 16 పేజీలు


## మండుతున్న.. ధరలు

- నియంత్రణలో పాలకుల విఫలం
- తగ్గిన కూరగాయల పంటల సాగు
- ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి
- వర్షా బావ పరిస్థితుల నేపద్యంలో కూరగాయల సాగుకు ఆసక్తి చూపని రైతులు
- మరింత పెరగనున్న కూరగాయల ధరలు
- ఆందోళన చెందుతున్న ప్రజలు

ప్రభాతవార్త, జగిత్యాల ప్రతినిధి

పెరుగుతున్న ధరలను నియంత్రించే నాధుడే కరువయ్యారు. రాజకీయపక్షాలు పెంచిన ధరలను తగ్గించాలని చేస్తున్న ఆందోళనలకు ఫలితం లేకుండా పోతుంది. పాలకవర్గాలు మాత్రం పెరిగిన ధరలను నియంత్రించడంలో పట్టనట్లుగా వ్యవహరిస్తున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్య ప్రజలు ధరల భారంతో జీవన విధానం అస్తవ్యస్తంగా తయారైంది. భారమైన జీవితంతో ఏదో ఒక విధంగా కాలాన్ని వెళ్ళదీస్తున్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, గ్యాస్, కాంప్లెక్స్ ఎరువుల ధరల పెరుగుదలతో పాటు నిత్యవసర వస్తువుల ధరలు కూడా నింగి నంటాయి.



2 లో..



ప్రజలపై, రైతులపై మోయలేని భారం పడింది. పెట్టుబడులు కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు కూరగాయల ధరల పెంపు మరింత షాక్ కు గురిచేసింది. కూరగాయల సాగు తగ్గడంతో దిగుబడి తగ్గి ధరలు విపరీతంగా పెరిగాయి. మార్కెట్లో ఏ కూరగాయ ధర చూసిన కిలో 50 రూపాయల పైచిలుకు పలుకుతుంది. దీంతో కూరగాయలను సామాన్య ప్రజానీకం కొనుగోలు చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. 20 నుంచి 30!! కూరగాయల ధరలు పెరిగాయి. ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో రవాణా చార్జీలు తదితర ఖర్చులు పెరగడంతో కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. కిలో మిర్చి ధర రూ . 80 పలుకుతుంది. అదేవిధంగా బీరకాయ, క్యారెట్, బీట్రూట్ కూరగాయలు కిలో ధర 80 రూపాయలకు చేరింది. కాకరకాయ, గోరుచిక్కుడు కూరగాయలు కిలో ధర 60 రూపాయలు పలుకుతుంది. ఆలుగడ్డ కిలో 50 రూపాయలు కాగా టమాట, వంకాయ కిలో 40 రూపాయలు ధర పలుకుతుంది. ఒక్కసారిగా 30!! మేరకు కూరగాయల ధరలు పెంచడంతో సామాన్య ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కూరగాయలు పండించే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పరిస్థితులు అనుకూలించకపోవడంతో దిగుబడి తగ్గి పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలు కావలసిన పరిస్థితి నెలకొంది. కూరగాయల తోటల సాగు తగ్గిపోవడంతో ఇతర ప్రాంతాలైన హైదరాబాద్, కర్నూల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి కూరగాయలను తీసుకొస్తున్నారు. రవాణా చార్జీలు కూడా పెరగడంతో ధరలు మరింత ప్రియం అయ్యాయి. 500 రూపాయలు తీసుకొని మార్కెట్ కు వెళ్తే వారానికి సరిపడా కూరగాయలు రావడం లేదు. ధరలు ఆకాశాన్ని అంటడంతో




2 లో..

# అలసత్వంపై వేటు..!

- ఏపీఎం,సీసీతో పాటు ఇద్దరి సిబ్బంది సస్పెన్షన్
- ధాన్యం కుంభకోణంపై చర్యలు
- ఐకెపి పై పర్యవేక్షణ కరువు
- ఇష్టారాజ్యంగా విధులు
- అటువైపు కన్నెత్తి చూడని ఉన్నతాధికారులు

**కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:**

అధికారుల అలసత్వం, నిరక్ష్యానికి వేటు పడింది. విధుల్లో ఇష్టారాజ్యం, పట్టింపు లేనితనం, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించకపోవడం మూలంగా ఏపిఎం, సీసీ తో పాటు ఇద్దరు సిబ్బంది విధుల నుంచి తొలగించబడ్డారు. కొద్దిరోజులుగా కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంగా చోటుచేసుకుంటున్న ధాన్యం కుంభకోణంపై జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ కొరడా ఝళిపించారు. కొద్దిరోజులుగా ధాన్యం పక్కదారి పట్టిన విషయమై లోతుగా దర్యాప్తు చేసిన అధికారులు విధుల పట్ల నిరక్ష్యం, అవినీతి పాల్పడిన వ్యక్తులపై చర్యలకు పూనుకున్నారు. అందులో భాగంగా కోనరావుపేట ఇందిరా క్రాంతి పథకం ఏపీఎం పరకాల రాజేశం, ఐకెపి మలకపేట సిసి శ్రీదేవి, బుక్ కీపర్ జంగిటి శ్రీనివాస్, వివో ఏ పరశురాములు విధుల నుంచి తొలగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదేశాలు జారీ చేశారు. అయితే కొంతకాలంగా ఐకెపి



2 లో..

# ఎస్ఐఆర్ పట్ల బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండాలి

- బీజేపీ సవరణ పేరుతో ఓట్లను తొలగించే కుట్ర చేస్తుంది
- ఇందిరమ్మ ఇళ్ల పై మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ లైన్ ఏర్పాటు
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**చందుర్తి/ ప్రభాతవార్త**

ఎస్ఐఆర్ పై బిఎల్ఎ లు అప్రమత్తంగా ఉండాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం అని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు చందుర్తి మండల కేంద్రంలో బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలకు) నిర్వహించిన అవగాహన సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గతంలో 2002లో చేపట్టిన ఓటరు జాబితా సవరణ కార్యక్రమం తరహాలోనే ప్రస్తుతం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండి

## మండుతున్న ధరలు

(మొదటిపేజీ తరువాయి..)

కూరగాయలు కొనుగోలు చేసేందుకు ప్రజలు అంతగా ఆసక్తి చూపటం లేదు. కొన్ని సందర్భాల్లో పచ్చళ్ళు తో కాలం వెళ్లదీస్తున్నారు. ప్రజలకు నిత్య అవసరమైన ధరాన్ని ఒకదాని తర్వాత మరొకటి పెంచుతూ పోతుండడంతో ఏమీ పాలు పోనీ పరిస్థితులు ఏర్పడ్డాయి. భవిష్యత్తులో జీవనం ముందుకు సాగడం ఎలా అని ఆందోళన చెందుతున్నారు. నిత్యవసర వస్తువులు కూడా విపరీతంగా పెరిగాయి. నూనె, పంచదార, బెల్లం, వివిధ రకాల ర్వలు, కందిపప్పు, సెనగ పప్పు, పెసరపప్పు తదితర నిత్యవసర వస్తువులన్నీ విపరీతంగా పెరగడంతో శాఖాహారం కూడా ప్రజలకు భారంగా పరిణమించింది. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని వాతావరణ శాఖ పేర్కొనడంతో కూరగాయల పంటల సాగుకు రైతులు పెద్దగా ఆసక్తి చూపటం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం రైతులు ముందుకు రావడం లేదు. దీంతో కూరగాయల ధరలు భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కూరగాయల పంటల సాగుకు అధికారులు ప్రోత్స హిస్తున్నప్పటికీ, తగిన సూచనలు సలహాలు ఇస్తున్నప్పటికీ రైతులు మాత్రం వాతావరణ , వర్షా బావ పరిస్థితుల నేపథ్యంలో ముందుకు రావడం లేదు. దీంతో ఇతర ప్రాంతాల నుండి కూరగాయలను దిగుమతి చేసుకోక తప్పదు. ఇంతకుముందు గ్రామాల్లో వాహనాలపై కూరగాయలు తీసుకొచ్చి ఇంటింటికి వెళ్లి అమ్మేవారు. ప్రస్తుతం వాహనాలపై కూరగాయలు తెచ్చి అమ్మే వారి సంఖ్య తగ్గింది. ప్రతి ఒక్కరూ మార్కెట్ కు వెళ్లక తప్పడం లేదు. కూరగాయల పంటల సాగు రైతులకు ఎంతగానో ఉపాధి కల్పించినప్పటికీ ప్రస్తుతం వారికి ఇబ్బందిగా మారింది. నష్టపోయి కూరగాయల సాగు చేయడం అవసరమా అని రైతులు అంటున్నారు. పరిస్థితులను గమనిస్తుంటే ఇకముందు అన్ని రకాల వస్తువులకు ధరలు మరింత పెరిగి ధరలు మండే అవకాశం లేకపోలేదని భావిస్తున్నారు. ఈ విషయంలో పాలకులు ప్రత్యేక చొరవ చూపి ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అసలే జూన్ మాసం పెట్టుబడుల మాసం. ఈ మాసంలోనే వ్యవసాయ పనులు రైతులు ప్రారంభించారు. పెట్టుబడులు పెట్టుకుంటేనే వ్యవసాయ పనులు ముందుకు సాగుతాయి. పాఠశాలలు పున ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు ఫీజుల చెల్లింపు,పుస్తకాల కొనుగోలు చేయాలి. ప్రైవేటు విద్యాసంస్థల్లో చేర్పించే తల్లిదండ్రులు తమ పిల్లలకు పెద్ద మొత్తంలో ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పెట్టుబడి పెట్టక తప్పదు. రైతులు మాత్రం ఆటు వ్యవసాయానికి ఇటు పిల్లల చదువుకు ఒకేసారి పెట్టుబడి పెట్టాలంటే తలకు మించిన భారంగా పరిణమించింది. ఏది ఏమైనప్పటికీ ధరల పెరుగుదల ప్రజల జీవన విధానాన్ని అతలాకుతలం చేస్తుంది.

## అలసత్వం పై వేటు..!

(మొదటిపేజీ తరువాయి..)

అధికారుల, సిబ్బంది పనితీరుపై ఆరోపణలు వెల్లువల వస్తున్నప్పటికీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కించారు. దానికి ఫలితంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కుంభకోణం చోటుచేసుకుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నిత్యం ఐకెపే సెంటర్ల పనితీరుపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటే ఇలాంటి ఘటనలు చోటు చేసుకునేవి కావాని రైతులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా మహిళా సంఘంలో సీసీ, సీఏల పని తీరుపై సంఘ సభ్యులతో పాటు గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకునే వారే కరువ అవ్వడంతో అవినీతి రాజ్యమేలుతుంది. అందులో భాగంగానే శ్రీనిధి రుణం మంజూరైనప్పటికీ 7 నెలలు గడిచిన సభ్యురాలికి డబ్బులు ఇవ్వకపోవడం, ఇబ్బందులు గురి చేయడమే నిదర్శనంగా నిలుస్తుంది. అదే గ్రామానికి చెందిన మరో సభ్యురాలు ప్రతినెల బ్యాంకు రుణం చెల్లిస్తున్నప్పటికీ, శ్రీనిధి రుణం కావాలని ఆరు నెలలుగా సిసి సిఎ ల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోకపోవడం వారి నిరక్ష్యాన్నికి అద్దం పడుతుంది. రుణాలు మంజూరు చేయడంలో చేతివాటం ప్రదర్శించడం, రుణాల బకాయిలు చెల్లించినప్పటికీ అదనంగా డబ్బులు చేయడం లాంటి ఘటనలు మండలంలో చోటు చేసుకుంటుంది. గతంలో కూడా విధుల నిరక్ష ్య, సంఘం డబ్బులు సొంతానికి వాడుకున్న ఘటనలో మేజర్ గ్రామానికి చెందిన వివోను అధికారులు విధుల నుండి తొలగించడం జరిగింది. ఏది ఏమైనా ఐకెపి అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించడం పై పర్యవేక్షణ లోపంతోనే వడ్ల కుంభకోణం, మహిని మహిళా సంఘాల సంఘాల్లో సభ్యులకు ఇబ్బందులు లాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎస్ఐఆర్ పట్ల బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండాలి


(మొదటిపేజీ తరువాయి..)

ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు..2002 కు ముందు ఓటు వేస్తే ఒక రకంగా ఓటు హక్కు లేకుంటే మరో రకంగా జాబితాను నింపాలని సూచించారు.. పేరులో అక్షర దోషాలు ఉంటే వాటిని సరిచుకొని బిఎల్ ఓలతో కలిసి ముందుకు పోవాలన్నారు..ప్రతి ఓటరు తమ ఓటు పేరు బీఎల్ఓల వద్ద ఉన్న ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ప్రజలకు ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలని తెలిపారు..ఎన్నికల సంఘం అనుమానాస్పద లేదా పరిశీలన జాబితాలో చేర్చిన ఓట్లకు సంబంధించి ఆయా ఓటర్లకు బీఎల్ఏలు సమాచారం అందించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే, సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులకు సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.. వేములవాడ నియోజకవర్గ పరిధిలో సుమారు 54 వేల ఓట్లు అనమలిష్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు.. ఎన్నికల్లో తిరిగినట్లుగా మళ్లి బిఎల్ఎ ఇంటి ఇంటికి తిరిగి ఓట్ల సవరణలో ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు...నియోజకవర్గ పరిధిలోని!!!అనేక గ్రామాల్లో ఇప్పటికే 89 శాతానికి పైగా ఓటరు మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు. ఇటీవల నియోజకవర్గ స్థాయిలో బీఎల్ఏలకు శిక్షణ శిబిరాలు కూడా నిర్వహించామని చెప్పారు.ఈ సందర్భంగా బీజేపీ ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు ప్రతిపక్షాలకు చెందిన ఓట్లను తొలగించే ప్రయత్నాలు చేస్తుందన్నారు, పశ్చిమ బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో బీజేపీకి నచ్చని వారి ఓట్లను లక్షల సంఖ్యలో తొలగించే ప్రయత్నాలు చేసిందన్నారు,. తెలంగాణలో కూడా సుమారు 80 లక్షల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తమిళనాడు ఒక పార్లమెంట్ పరిధిలో నూతనంగా 80 వేల ఓట్లు వారికి అనుగుణంగా ఉన్నవారిని చేర్చారని తెలిపారు...ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నిరక్ష ్య చేయకుండా తమ ఓటు జాబితాలో ఉందో లేదో వెంటనే తనిఖీ చేసుకోవాలని, ఓటు హక్కును కాపాడుకోవాలని విప్ పిలుపునిచ్చారు.చందుర్తి మండల పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.. ఇప్పటికే మొదటి విడతలో సుమారు 500 పై చిలుకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని మళ్లీ రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు...మండల పరిషత్ కేంద్రంలో ప్రజా పాలన సమయంలో దరఖాస్తు చేసుకోలేని వారి కోసం నూతనంగా కౌంటర్ లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు... అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు..ఇండ్ల నిర్మాణం బేస్ మెంట్ దశలో,గోడలు ఉండి స్లాబ్ దశలో ఆగిపోయిన వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కింద ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు..త్వరలోనే అడుగు స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు..ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, చందుర్తి గ్రామ సర్పంచ్ పులి సత్యం,మండల అధ్యక్షులు గొట్టె ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చింతపంటి రామస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్, మాజీ జడ్పీటీసీలు నాగం కుమార్,పొద్దుపొడుపు లింగారెడ్డి, నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, దూది శ్రీనివాసరెడ్డి,పలు గ్రామాల సర్పంచులు బిఎల్ఏలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## సిపిఐ దశాబ్దాల పోరాట ఫలితమే పాకాల హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం

**గార్ల,జూన్28,ప్రభాతవార్త:**

మండలంలోని రాంపురం సమీపంలోని పాకాల ఏటిపై జరుగుతున్న హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం సిపిఐ దశాబ్దాల పోరాట ఫలితమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. సిపిఐ బృందంతో కలసి ఆదివారం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పోరాటాల ఫలితంగా బ్రిడ్జి మంజూరు అవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వర్షాకాలం వస్తే ఈ ప్రాంత ప్రజలకు రహదారి సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురయ్యారని, అత్యవసర సమయంలో 30కిలోమీటర్లు చుట్టూ తిరిగి మండల కేంద్రానికి రావాల్సి వచ్చేదని, మూడు నెలల ఆటంకంతో విద్యార్థులు ఇంట్లోనే ఉండాల్సిన దుస్థితి ఏర్పడేదని ఆవేదన వ్యక్తం చేశారు.



## వేములవాడ ఏరియా ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త**

వేములవాడ ఏరియా ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నేడు 391 కేంద్రాల్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.పోలియో చుక్కలు పూర్తిగా సురక్షితమైనవని, పిల్లలను పోలియో మహమ్మారి నుంచి రక్షించేందుకు ఇవి అత్యంత అవసరమని అన్నారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.పోలియో రహిత భారతదేశాన్ని శాశ్వతంగా కొనసాగించేందుకు ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. నేడు చుక్కలు వేయించుకోని చిన్నారుల కోసం ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన కుటుంబాల చిన్నారులను గుర్తించి వారికి కూడా పోలియో చుక్కలు అందిస్తామని, హైరిస్క్ ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించి అక్కడ కూడా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరిన ఆయన... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వైద్యారోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు. పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందేలా కొత్త ఆసుపత్రుల నిర్మాణంతో పాటు జిల్లా ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు.అలాగే ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్ఓసీల ద్వారా ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న అనేక మందికి ఆర్థిక సహాయం అందించి చికిత్స కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్ తోపాటు కౌన్సిలర్లు, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**మహబూబాబాద్ టౌన్,జూన్28,ప్రభాతవార్త:**

ఐదేళ్లలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని టిపిసిసి డాక్టర్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వీరన్ననాయక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని కురవి మండలం మోద్గులగూడెం, జుజురుతండా, అయ్యగారిపల్లి గ్రామల్లో ఏర్పాటు చేసిన పల్స్పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం మొద్గులగూడెం గ్రామంలోని నిరుపేద వ్యక్తి సైదులు కుటుంబానికి తన తండ్రి గోపానాయక్ జ్ఞాపకార్థంగా 25కేజీల బియ్యాన్ని అందజేసి ఆ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆయా గ్రామల్లో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచ్లు చింతమల్ల ప్రవీణ్కుమార్, జక్కుల మాధవినాగన్న, బానోత్ శిరీష, ఉపసర్పంచ్లు శ్రీధర్గౌడ్, శరత్కుమార్, నాయకులు కోడి రాములు, జనార్థన్రెడ్డి, కుమారిదేవి, కవితవీరన్న, పద్మపుల్లయ్య, సురేష్, స్పందనకుమార్, వెంకన్న, బాబు, నరేష్, సుజాత, లైలా, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**మహబూబాబాద్ టౌన్,జూన్28,ప్రభాతవార్త:**

చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరు కవిత డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని, మహిళలకు జరుగుతున్న దాడులను అరికట్టేందుకు మహిళలంతా ఏకమై ఉద్యమాలు చేయాలని కోరారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# రామగుండానికి మరో 25 ఏళ్ల భరోసా

**పాత గనుల స్థానంలో మెగా**
**కోల్‌మైన్ ప్రాజెక్టు**
**315 మిలియన్**
**టన్నుల బొగ్గు నిల్వలు.**
**. రూ.2,194 కోట్లతో అభివృది**
**5,400 మంది ఉద్యోగులకు భద్రత..**
**600 మంది కాంట్రాక్టు**
**సిబ్బందికి ఉపాధి**
**ఎన్టీపీసీకి బొగ్గు సరఫరాకు**
**ఢోకా లేదు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రామగుండం-1 ఏరియాలోని కొన్ని పాత భూగర్భ బొగ్గు గనులు బొగ్గు నిల్వలు తగ్గిపోవడంతో మూతపడే దశకు చేరుకున్నప్పటికీ, మొత్తం రామగుండం ప్రాంతంలో బొగ్గు తవ్వకాలు నిలిచిపోతాయనే ప్రచారానికి సింగరేణి తాజా ప్రణాళికలు పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. బొగ్గు ఉత్పత్తిని దీర్ఘకాలికంగా కొనసాగించడంతో పాటు ఉద్యోగాలను పరిరక్షించే లక్ష్యంతో సంస్థ రూపొందించిన ఖిరామగుండం కోల్‌మైన్ మెగా ప్రాజెక్టుఖి ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు తుది పర్యావరణ అనుమతులు మంజూరు చేయడంతో అమలు ప్రక్రియ వేగం పుంజుకోనుంది. రామగుండం-1 ఏరియాలో దశాబ్దాలుగా బొగ్గు ఉత్పత్తికి వెన్నెముకగా నిలిచిన పలు భూగర్భ గనుల్లో నిల్వలు తగ్గిపోతున్నాయి. జీడీకే10 ఇంక్లైన్, వకీల్‌పల్లి తదితర గనులు తమ ఉత్పత్తి జీవితకాలం చివరి దశకు చేరుతున్నాయి. అయితే పాత గనులను మూసివేయడమే కాకుండా వాటి స్థానంలో



ఆధునిక సాంకేతికతతో భారీ స్థాయిలో బొగ్గు ఉత్పత్తి కొనసాగించేలా సింగరేణి సమగ్ర ప్రణాళిక రూపొందించింది. ఇందులో మూడు భూగర్భ గనులు, రెండు ఓపెన్‌కాస్ట్ విస్తరణలను ఒకే యూనిట్‌గా విలీనం చేసి మెగా ప్రాజెక్టుగా అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలో దాదాపు 314.98 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు భూగర్భ సర్వేలు నిర్ధారించాయి. సుమారు రూ.2,194 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు ద్వారా రాబోయే 25 సంవత్సరాల పాటు నిరంతరాయంగా బొగ్గు ఉత్పత్తి కొనసాగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో రామగుండం ప్రాంతంలో బొగ్గు ఉత్పత్తికి దీర్ఘకాలిక స్థిరత్వం లభించనుంది. పాత గనులు మూతపడుతున్న నేపథ్యంలో ఉద్యోగ భద్రతపై కార్మికుల్లో నెలకొన్న ఆందోళనలకు కూడా ఈ ప్రాజెక్టు ఊరటనిస్తోంది. సింగరేణి యాజమాన్యం ప్రకారం, కొత్త ప్రాజెక్టు ద్వారా సుమారు 5,400 మంది శాశ్వత ఉద్యోగులు, 600 మంది కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కొనసాగనుంది. ప్రస్తుతం మూతపడుతున్న గనుల్లో పనిచేస్తున్న సిబ్బందిని దశలవారీగా కొత్త ఓపెన్‌కాస్ట్, ఇతర యూనిట్లకు బదిలీ చేసి సేవలను కొనసాగించేలా కార్యాచరణ రూపొందించారు. దీంతో ఉద్యోగాల కోతకు అవకాశం ఉండదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. రామగుండం ప్రాంత ఆర్థిక వ్యవస్థలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోంది. వేలాది కుటుంబాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా బొగ్గు గనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. కొత్త



ప్రాజెక్టు అమలులోకి రావడంతో ఉపాధి అవకాశాలు కొనసాగడమే కాకుండా రవాణా, యంత్రాల నిర్వహణ, కాంట్రాక్టు పనులు, వ్యాపార రంగాలకు కూడా ఊతం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఈ ప్రాజెక్టు కీలక బలంగా మారనుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు, రామగుండంలోని ఎన్టీపీసీ విద్యుత్ కేంద్రానికి బొగ్గు సరఫరాపై వ్యక్తమవుతున్న సందేహాలకు కూడా ఈ ప్రాజెక్టు సమాధానంగా నిలుస్తోంది. రాబోయే దశాబ్దాల్లోనూ అవసరమైన స్థాయిలో బొగ్గు ఉత్పత్తి కొనసాగుతుండటంతో ఎన్టీపీసీతో పాటు ఇతర వినియోగదారులకు సరఫరాలో అంతరాయం ఉండదని అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కూడా ఈ ప్రాజెక్టు వ్యూహాత్మక ప్రాధాన్యం సంతరించుకుంది. మొత్తంగా చూస్తే, రామగుండం-1 ఏరియాలో కొన్ని పాత గనులు మూతపడటం ఒక సహజ ప్రక్రియ మాత్రమేనని, అది మొత్తం బొగ్గు ఉత్పత్తికి ముగింపు కాదని సింగరేణి తాజా ప్రణాళికలు స్పష్టం చేస్తున్నాయి. భారీ బొగ్గు నిల్వలు, కేంద్ర అనుమతులు, వేలాది ఉద్యోగాలకు భరోసా, ఎన్టీపీసీకి నిరంతర బొగ్గు సరఫరా వంటి అంశాలతో ఖిరామగుండం కోల్‌మైన్ మెగా ప్రాజెక్టుఖి రామగుండం ప్రాంత భవిష్యత్తుకు కొత్త దిశను చూపనుందని పరిశ్రమ వర్గాలు విశ్వసిస్తున్నాయి.

## నేరాలు-దారుణాలు

### ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పై కేసు నమోదు

**తహసీల్దార్ ఫిర్యాదు**

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు పలువురిపై కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కరీంనగర్ రూరల్ తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొమ్మకల్ లోని శ్రీ రాజరాజేశ్వర కాలనీలో ఈ నెల 27 న సాయంత్రం 6.15 గంటల సమయంలో నిషేధిత భూమిలోకి చొరబడ్డారు. ఈ భూమిపై కరీంనగర్ ఆర్డీవో ఈ నెల 18న సి1/4718/2026 ప్రొసిడింగ్స్ జారీ చేశారు. స్టేటస్ కో ఉన్న భూమిలోకి చొరబడడం నేరమని తహసీల్దార్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బిఎన్ఎస్ఎస్ 2023 సెక్షన్ 164 ప్రకారం స్టేటస్ కో ఇచ్చిన భూమిలోకి చొచ్చుకపోవడం నేరంగా పరిగణించాలని కోరారు. ఈ భూమికి సంబంధించి శ్రీకర్, గాండ్ల లక్ష్మీనారాయణతో పాటు మరి కొందరి మధ్య వివాదం తలెత్తిందని ఇందుకు సంబంధించిన నివేదిక ఇప్పటికే రెవెన్యూ ఇన్స్ పెక్టర్ నివేదిక ఇచ్చారని తెలిపారు. తాజాగా జరిగిన పరిణామాలకు సంబంధించిన నివేదిక కూడా అందించారని తహసీల్దార్ ఆ ఫిర్యాదులో వివరించారు. వివాదంలో ఉన్న ఈ భూమికి కరీంనగర్ ఆర్డీవో స్టేటస్ కో ఇచ్చిన సమయంలో చొరబడడం నేరమని వెల్లడించారు. తాసిల్దారు కరీంనగర్ ఎమ్మెల్యే కాలనీ వాసులతో కలిసి అట్టి స్టేటస్కో ఉన్న భూమిలోనికి వెళ్లినట్లు వీడియో క్లిప్పింగులు కూడా చూశామని తహశీల్దార్ పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, అతని అనుచరులు, కాలనీ వాసులు భాగస్వాములు అయ్యారని వివరించారు. కరీంనగర్ రూరల్ తహశీల్దార్ ఫిర్యాదు మేరకు క్రిమినల్ కేసు నమోదు చేశామని సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.

### వివాహిత ఆత్మహత్య..

*మానకొండూర్, ప్రభాతవార్త:*

మండలంలోని లింగాపూర్ గ్రామంలో తాళ్ల అనిత(41) అనే వివాహిత ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు ఆదివారం తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగాపూర్ గ్రామానికి చెందిన తాళ్ల అనితసంపత్ దంపతులకు కూతురు, కుమారుడు ఉన్నారు. సంపత్ కూతురు కుటుంబ సభ్యులను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకోవడంతో తల్లి అనిత మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న మానకొండూరు సిఐ శ్రీలత ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



### రిక్రియేషన్ క్లబ్ ఈసీ మెంబర్‌గా ప్రవీణ్ కుమార్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో కార్యనిర్వాహక సభ్యుడిగా (ఈసీ మెంబర్) మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సుల్తానాబాద్ రిక్రియేషన్ క్లబ్ ప్రతిష్టాత్మక సంస్థగా గుర్తింపు పొందిందని, సామాజిక సేవా కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. క్లబ్ అభివృద్ధి కోసం, సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏకగ్రీవ ఎన్నికపై క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు

### ఎల్లమ్మ గుడిలో దొంగలు

**కాల్వ శ్రీరాంపూర్ . ప్రభాతవా**

మ్తుండలంలోని మిర్జాంపేట గ్రామంలో గీతా కార్మికుల ఆరాధ్యదైవ మైన ఎల్లమ్మ తల్లి గుడిలో ఆదివారం దొంగలు పడినట్లు ఆ గ్రామ సర్పంచ్ పోశాల శైలజ సదానందం తెలిపారు. ఎల్లమ్మ తల్లి కి ఉన్న పుస్తెలు, మట్టెలు, దొంగలు ఎత్తుకెళ్లినట్లు సర్పంచి తెలిపారు.

### ఓటర్ సవరణ ప్రక్రియ ప్రారంభం

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని కన్నాల, పందులపల్లి పోలింగ్ బూత్ ల పరిధిలో ఎస్ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఆదివారం ఇంటింటికి తిరిగి ఫారమ్స్ అందించారు. ఓటర్లను కలిసి వారికి ఎమ్యునరేషన్ ఫార్మ్ ఇవ్వడంతోపాటు ఓటరు సవరణ ప్రక్రియ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, బి ఎల్ ఓ లు నాంపల్లి మానస విజయలక్ష్మి, బి ఎల్ ఏ లు కావటి సందీప్ యాదవ్ సర్దార్ పాషా,నాంపల్లి రంజిత్, పాల్గొన్నారు.

### పోలియో రహిత సమాజమే మనందరి బాధ్యత

**రామగిరి ప్రభాతవార్త**

పోలియో రహిత సమాజమే మనందరి బాధ్యత అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దాసరి శివ అన్నారు. రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన స్వర్గీయ శ్రీపాదరావు స్మారక బస్ షెల్టర్ లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి శివ మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులకు పోలియో చుక్కలపై అవగాహన కల్పించారు. పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో టీకాలు వేయించాలని సూచించారు. రద్దీ ఎక్కువగా ఉండే బస్ షెల్టర్ లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్, బొంతల రమేష్, వైద్య సిబ్బంది భరత్, ఉమా దేవేందర్ రెడ్డి, ఆశా భాగ్య తదితరులు పాల్గొన్నారు.



### పోలియో అనే రెండు చుక్కల మందు చిన్నారుల జీవితాంతం రక్షణ కవచం

**50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలోనే 100 పడకల ఆసుపత్రిగా మారుస్తాం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ప్రతి చుక్క ప్రతి చిన్నారికి రక్షణ అని, పోలియో రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రతి తల్లిదండ్రి ఈ పోలియో కార్యక్రమంలో భాగస్వామి కావాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైద్యాధికారులు, స్థానిక నాయకులతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో అనే రెండు చుక్కలు పిల్లలకి జీవితాంతం రక్షణగా నిలుస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో పోలియో చుక్కల కేంద్రాలను అందుబాటులో ఉంచిందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచి పలు పథకాలు సాధించిందని గుర్తు చేశారు. ప్రజలందరూ ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరుతూ, ప్రస్తుతం ఉన్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఆధునీకరణ చేస్తూ త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్, మున్సిపల్ ఛైర్మన్ నూగిల్ల మల్లయ్య, వైస్ ఛైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్, స్థానిక కౌన్సిలర్ కొట్టే స్వరూప, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**

**బూత్ లెవల్ ఏజెంట్లకు ఎస్ ఐ ఆర్ పై అవగాహన సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్**

కథలాపూర్ ప్రభాత వార్త,



ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం అని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు కథలాపూర్ మండల కేంద్రంలో బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) నిర్వహించిన అవగాహన సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గతంలో 2002లో చేపట్టిన ఓటరు జాబితా సవరణ కార్యక్రమం తరహాలోనే ప్రస్తుతం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు..2002 కు ముందు ఓటు వేస్తే ఒక రకంగా ఓటు హక్కు లేకుంటే మరో రకంగా జాబితాను నింపాలని సూచించారు.. పేరులో అక్షర దోషాలు ఉంటే వాటిని సరిచుకొని బిఎల్ ఓలతో కలిసి ముందుకు పోవాలన్నారు..ప్రతి ఓటరు తమ ఓటు పేరు బీఎల్ఓల వద్ద ఉన్న ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ప్రజలకు ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలని తెలిపారు..ఎన్నికల సంఘం అనుమానాస్పద లేదా పరిశీలన జాబితాలో చేర్చిన ఓట్లకు సంబంధించి ఆయా ఓటర్లకు బీఎల్ఏలు సమాచారం అందించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే, సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులకు సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.. వేములవాడ నియోజకవర్గ పరిధిలో సుమారు 54 వేల ఓట్లు అనమలిష్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు.. ఎన్నికల్లో తిరిగినట్లుగా మళ్లి బిఎల్ఎ ఇంటి ఇంటికి తిరిగి ఓట్ల సవరణలో ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు...నియోజకవర్గ పరిధిలోని!!!అనేక గ్రామాల్లో ఇప్పటికే 89 శాతానికి పైగా ఓటరు మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు. ఇటీవల నియోజకవర్గ స్థాయిలో బీఎల్ఏలకు శిక్షణ శిబిరాలు కూడా నిర్వహించామని చెప్పారు.బీజేపీ ఓట్ల సవరణ పేరుతో ప్రశ్నించే గొంతుల ఓట్లను తొలగించే కుట్ర చేస్తుందిఈ సందర్భంగా బీజేపీ ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు ప్రతిపక్షాలకు చెందిన ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో బీజేపీకి నచ్చని వారి ఓట్లను లక్షల సంఖ్యలో తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణాలో కూడా సుమారు 80 లక్షల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తమిళనాడు ఒక పార్లమెంట్ పరిధిలో నూతనంగా 80 వేల ఓట్లు వారికి అనుగుణంగా ఉన్నవారిని చేర్చారని తెలిపారు.ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నిరక్ష ్యం చేయకుండా తమ ఓటు జాబితాలో ఉందో లేదో వెంటనే తనిఖీ చేసుకోవాలని, ఓటు హక్కును కాపాడుకోవాలని విప్ పిలుపునిచ్చారు..అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకథలాపూర్ మండల పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని మళ్లీ రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు... మండల పరిషత్ కేంద్రంలో ప్రజా పాలన సమయంలో దరఖాస్తు చేసుకోలేని వారి కోసం నూతనంగా కౌంటర్ లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని విప్ సూచించారు..ఇండ్ల నిర్మాణం బేస్ మెంట్ దశలో,గోడలు ఉండి స్లాబ్ దశలో ఆగిపోయిన వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కింద ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు..త్వరలోనే అడుగు స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి ఆజీమ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజు, పీసీసీ సభ్యులు తొట్ల అంజయ్య, రాష్ట్ర ఫిషర్మెన్ కమిటీ ప్రధాన కార్యదర్శి కల్లెడ గంగాధర్, నాయకులు వెలిచాలా సత్యనారాయణ, పిడుగు తిరుపతి రెడ్డి, అల్ల కొండ లింగం గౌడ్, భైరదేవ్ యాదవ్, ధనుంజయ రెడ్డి, రవి, ఆదిరెడ్డి, రాజారెడ్డి, ఆఫీస్ తదితరులు పాల్గొన్నారు




## అంబారిపేట్ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం

కథలాపూర్ ప్రభాతవార్త,



ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంబారిపేట్ ఒల్డ్ పరిధిలోని అంబారిపేట్ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వేముల లక్షి ్మ గంగరాజం , ఉపసర్పంచ్ కరిపె సత్యనారాయణ , వైద్యాధికారి డా. రచన 05 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేసి లాంఛనంగా ప్రారంభించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబారిపేట్ ఒల్డ్ పరిధిలో మొత్తం 2,075 మంది 05 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష ్యంగా ఉండగా, ఈ రోజు సాయంత్రం 5:20 గంటల వరకు 1,888 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా 91 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగింది. మిగిలిన చిన్నారులకు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయడం ద్వారా పూర్తి చేయనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి తిరుమల శ్రీధర్, పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ, ఫార్మసిస్ట్ రెహమాన్, స్టాఫ్ నర్స్ విజేత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## భీమారంలో వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల కేంద్రంలో ఆదివారం శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కమిటీ, అన్ని కులసంఘాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవంలో ఉదయం నిత్య హోమం, ప్రత్యేక పూజలు, పల్లకి సేవ అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీదేవి–భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు భీమారం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన మహా అన్నప్రసాద కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాద భోజనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడు తూ, గ్రామ ప్రజల సహకారం, అన్ని కులసంఘాల సమిష్టి కృషితో ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## ఉమ్మడి మేడిపల్లి మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

**ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి**

**వైద్యాధికారిణి డా. మిట్టపల్లి రమ**

భీమారం / మేడిపల్లి, ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉమ్మడి మేడిపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. పుట్టిన పిల్లల నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమం కోసం మండల వ్యాప్తంగా 31 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయగా, మొత్తం 4,859 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష ్యంగా నిర్ణయించారు. తొలి రోజు 4757 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మిగిలిన అర్హులైన చిన్నారులకు సోమవారం నుంచి ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తామని ఉమ్మడి మేడిపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ మిట్టపల్లి రమ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా, 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. మేడిపల్లి, భీమారం మండలాల వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



## భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న ప్రతిష్టాపనోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో గల స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీ విశ్వక్సేన సహిత విజ్ఞ విమోచక ఆంజనేయస్వామి ప్రతిష్టాపన రెండవ రోజు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా నూతన విగ్రహములకు నవ కలశ నపనము జరిగింది. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి శిష్యులైన సి.హెచ్ విశ్వనాథ్ ఆచార్యుల వైదిక నిర్వహణలో పాంచరాత్ర ఆగమ పద్ధతిలో ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందని ఆలయ ప్రధానార్చకులు సేనాపతి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో శిరిసినహల్ నరసింహమూర్తి , ద్రావిడ వేద ప్రబంధ పారాయణం చేయగా కలకుంట్ల నరసింహమూర్తి కలకుంట్ల నితిన్ ఆచార్యులు వైద గోవర్ధనాచార్యులు ,దామెర విష్ణువర్ధనాచార్యులు , ఘన్ముక్ల సంతోష్ ఆచార్యులు ఇందుర్తి మధుసూదన చార్యులు ప్రధాన రిత్విక్కులుగా వ్యవహరిస్తున్నారని ప్రవీణ్ కుమార్ తెలిపారు. సాయంకాలం శ్రీ విశ్వక్సేన సహిత విజ్ఞ విమోచక ఆంజనేయస్వామి నూతన విగ్రహములకు పల, పుష్ప,ధాన్య ,శయ్యాదివాసం ఉంటుందని, ఈ యాగంలో భక్తులు ఎవరైనా ఉద్యోగ ప్రాప్తి కోసం , శీఘ్ర వివాహం కోసం ,సత్సంతానం కావాలనుకునేవారు ఆలయంలో సంకల్పం చేసుకొని ఇట్టి ఆదివాస కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందాలి అని ఆయన తెలిపారు.

# ఉపాధ్యాయుల పలుకుబడి, పైరవీ సర్దుబాటులను నిరోధించాలి

## ప్రభుత్వ నిబంధనల మేరకు

## ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాల

## ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

జగిత్యాల జిల్లా డిమాండ్.



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ అత్యవసర సమావేశం తిరుకోల శ్యాంసుందర్ అధ్యక్షతన నిర్వహించడమయినది.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ....గత విద్యా సంవత్సరం, జగిత్యాల జిల్లా కేంద్రానికి సమీపంలోని మండలాల్లో పనిచేస్తున్న కొందరు ఉపాధ్యాయులను, నిబంధనలకు విరుద్ధంగా, జగిత్యాల పట్టణంలో పైరవీ మరియు పలుకుబడి సర్దుబాట్లు చేయడం జరిగింది. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఉపాధ్యాయుల సర్దుబాటు, ఈ నెల 30వ తారీఖున ఉన్న సంఖ్య ఆధారంగా నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పక్షాన జిల్లా విద్యాశాఖ అధికారి కెలవత్ రాము కి ప్రాతినిధ్యం చేసియున్నాము. విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న, ఉపాధ్యాయుల సర్దుబాటును జీవో ఎంఎస్ నెంబర్ 25 ప్రకారం నిర్వహించవలసి ఉంది. ఈ జీవో ప్రకారం సర్ ప్లస్ ఉపాధ్యాయులను, మొదట వారు పని చేస్తున్న కాంప్లెక్స్ పరిధిలో సర్దుబాటు చేయవలసి ఉంటుంది. ఆ తదుపరి మండలంలో, మండలంలో సర్దుబాటు అనంతరం, మిగులు ఉన్న ఉపాధ్యాయులను పక్క మండలాలకు సర్దుబాటు చేయవలసి ఉంటుంది. ఈ విద్యా సంవత్సరం ఏలాంటి పక్షపాత వైఖరి, అవినీతి, అక్రమాలు, పలుకుబడి పైరవీలు లేకుండా జీవో ఎంఎస్ నెంబర్ 25 మేరకు పారదర్శకంగా ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని, లేనియెడల ఉద్యమ కార్యాచరణ ప్రకటించవలసి ఉంటుందని,జగిత్యాల జిల్లా విద్యాశాఖకు, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జగిత్యాల జిల్లా నాయకులు తిరికోవెల శ్యాంసుందర్, కొక్కుల రామచంద్రం, దాశెట్టి రవీందర్ రెడ్డి, అంబటి భూమేశ్వర్, ఎడ్ల గోవర్ధన్, గట్ల సంతోష్ కుమార్, ఎన్నం రామ్ రెడ్డి,బోగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్పూర్ మండల పెయింటింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక...

బీర్ పూర్ ప్రభాత వార్త.జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో పెయింటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో, సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా జరిగాయి. మండలంలోని పెయింటింగ్ కార్మికులందరూ ఏకతాటిపైకి వచ్చి, ఎలాంటి విభేదాలు లేకుండా ఏకగ్రీవంగా నూతన బాధ్యులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా బెత్తపు శేఖర్, ఉపాధ్యక్షులుగా పూడూరి మహేష్, ప్రధాన కార్యదర్శిగా సర్ధ యేసు, క్యాషియర్‌గా బందెలా రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సంఘ సలహాదారులుగా పూడూరి లక్ష్మణ్, బండారి శేఖర్‌తో పాటు మరికొందరు కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినందుకు మండల పెయింటింగ్ కార్మికులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో నూతనంగా ఎన్నుకోబడిన పెయింటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికుల సంక్షేమం కోసం అన్ని రకాల చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా పెయింటింగ్ వర్కర్స్‌కు సంబంధించిన పనుల ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, రేట్లలో వ్యత్యాసాలు లేకుండా అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు. కార్మికుల యోగక్షేమాలే పరమావధిగా, వారికి ఎలాంటి కష్టం వచ్చినా అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పెయింటింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు అంతా ఐక్యంగా, ఒకే తాటిపై నడుస్తూ కృషి చేస్తామని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఉద్ఘాటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీకి మండలంలోని పలువురు కార్మికులు, స్థానిక నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.



# 22వ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



జగిత్యాల పట్టణం లోని 22వ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.22వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి అరవ లక్ష్మి స్వయంగా కార్యక్రమంలో పాల్గొని, ఆరోగ్య శాఖ సిబ్బందితో కలిసి చిన్నారూ లకు పోలియో చుక్కలు వేయించేలా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ అరవ లక్ష్మి మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు సహకరించాలి అని అన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సర్! అవగాహనలో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్

## ఫారాలు నింపడంలో ఓటర్లకు సాయం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

ఎన్యూమరేషన్ ఫారాలు పూరించడం ఓటర్లకు ఇబ్బంది కరంగా మారింది. చాలా చోట్ల ఓటర్ల జాబితా సవరణ పై ప్రజలకు అవగాహన ఉండడం లేదు. ఈ పరిస్థితుల్లో జిల్లా కేంద్రం లో, డివిజన్ లలో, మండలాల్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వారి సంఘాల ప్రతి నిధులు ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు., క్యూఆర్ కోడ్ తో ముద్రితమైన ఈ ఫారం లో చిన్న తప్పు చేసినా ఓటు విషయం లో గందరగోళం నెల కొనే పరిస్థితి ఉందని ఆందోళన పడుతున్న నేపథ్యంలో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ప్రతి నిధులు నియోజకవర్గం, భాగం సంఖ్య, క్రమ సంఖ్య,బంధుత్వం తదితర వివరాలు ఎలా పొందు పర్చాల అనేది పలు చోట్ల వివరిస్తున్నారు .2002 ఓటర్ల జాబితా లో ఉన్న ఓటర్లు,తాజా ఓటర్లు జాబితా లో ఉన్న ఓటర్లకు ఒకే రకమైన ఫారం ఇస్తున్నారు.ఇందులో వివరాలు వేర్వేరు గా నింపాల్సి ఉంటుంది.ఎక్కువ మంది అవగాహన లేక పత్రాలను నింపడం లేదు.చాలా మందికి ఎపిక్ నెంబర్ ఎలా తెలుసు కోవా లో తెలియడం లేదు. అలాంటి వారికి సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ప్రతి నిధులు అవగాహన కల్పిస్తున్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలవాలని,దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ గ్రామంలో ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని స్థానిక ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్,సామాజిక నాయకులు పిలుపునిచ్చారు.పిల్లల భవిష్యత్తు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు తమ పనులను పక్కన పెట్టి మరీ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి కుటుంబం భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ,తొలి రోజు కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారుల కోసం జూన్ 29,30 తేదీల్లో సిబ్బంది నేరుగా ఇంటింటికీ వెళ్లి చుక్కల మందు వేస్తారని తెలిపారు.ఏ ఒక్క చిన్నారి కూడా ఈ అవకాశాన్ని కోల్పోకుండా, పోలియో మహమ్మారి బారిన పడకుండా తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



# నిండు జీవితానికి రెండు చుక్కలు

## ప్రతి ఒక్కరూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు వేయించాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



ప్రతి ఒక్కరు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లాలో ఐదేళ్లలోపు చిన్నారులను పోలియో రహిత భారత నిర్మాణంలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, దేశం నుండి పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, గ్రామాలు, ప్రతి ప్రాంతంలో పోలియో బూత్‌లు ఏర్పాటు చేసి ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పోలియో బూత్‌లలో అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేశామని, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకుండా అధికారులు, వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోరే జయ గంగమల్లు, ఏనుగుల లావణ్య రాజేందర్, కూతురు శేఖర్, కూతురు రాజేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సుజాత, జిల్లా ఉపాధి అధికారి డా. శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎం ఎల్ ఎ

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త..



జగిత్యాల పట్టణ ఒకటవ వార్డులో రిటైర్డ్ డిప్యూటీ డిఈ పూల్లూరీ మాధవ రావు భార్య ఇటీవల చనిపోగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించారు.ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య. కౌన్సిలర్ చెట్టే గంగాధర్,మాజీ కౌన్సిలర్ కుసరి అనిల్,సంతోష్ తదితరులు ఉన్నారు.

# నేడు సరస్వతి ఆలయ 12 వ వార్షికోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ సమీపంలోని నూకపల్లి అర్బన్ కాలనీలో కొండపై వెలిసిన సరస్వతి ఆలయం ద్వాదశ వార్షికోత్సవం సోమవారం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.సోమవారం ఉదయం సుప్రభాత సేవ, అష్టోత్తర శత కళాశాభిషేకం, దేవత్స హ్వానం అగ్నిప్రతిష్ట, సరస్వతి మతా హవనం, బలిహరణం, పూర్ణహుతి,, మహాకుంబా భిషేకం,, హరతీ మంత్రపుష్పం కార్యక్రమాలుంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ వైధిక కార్యక్రమాలు బ్రహ్మశ్రీ తీగుళ్ల విషు శర్మ ఆధ్వర్యంలో జరుగుతాయాని పేర్కొన్నారు.కార్యక్రమాల అనంతరం అన్నదానం ఉంటుందని తెలిపారు.

# మెట్‌పల్లికి చెందిన వడ్లకొండ దివ్య కు ఓయూ డాక్టరేట్

**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :**



ఉస్మానియా యూనివర్సిటీ నుంచి జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణానికి చెందిన వడ్లకొండ దివ్య ప్రతిష్టాత్మక పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీని అందుకొని స్థానికంగా గొప్ప కీర్తిని చేకూర్చారు. ప్రస్తుతం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో విస్తరణ అధికారిగా (ఈఓ) బాధ్యతలు నిర్వహిస్తున్న వడ్లకొండ దివ్య, ఓయూ ఆర్ట్స్ కాలేజీ సోషియాలజీ విభాగం నుంచి గురువారం ఈ అత్యున్నత పట్టాను స్వీకరించారు. ప్రముఖ ఆచార్యులు ప్రొఫెసర్ రామ్ షెఫర్డ్ భీనవేణి పర్యవేక్షణలో ఆమె తెలంగాణ రాష్ట్రంలో ఎంపిక చేసిన గ్రామీణపట్టణ ప్రాంతాలపై ఒక అధ్యయనం అనే సామాజిక ప్రాధాన్యత కలిగిన అంశంపై విస్తృత పరిశోధనలు చేసి సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రకటించింది. మెట్‌పల్లికి చెందిన పద్మశాలీ సామాజిక వర్గ ప్రముఖులు, వడ్లకొండ గంగారం, లక్ష్మీబాయి మనమరాలు, అలాగే వడ్లకొండ వెంకటరావు స్నేహలత దంపతుల ఏకైక పుత్రిక అయిన దివ్య మెట్ పల్లి లో ప్రాథమిక విద్యాభ్యాసం అనంతరం తన ఉన్నత చదువులన్నింటినీ ఉస్మానియా యూనివర్సిటీలోనే కొనసాగించడం విశేషం. బీఎస్సీ పూర్తి చేసిన అనంతరం ఓయూలోనే ఎంఏ సోషియాలజీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం (గోల్డ్ మెడల్) సాధించిన ఆమె, ఆ తర్వాత యూజీసీ నెట్ అర్హత సాధించి జేఆర్ఎఫ్ ఫెలోషిప్‌తో తన పరిశోధనను అత్యంత విజయవంతంగా పూర్తి చేశారు. తన అసాధారణ విజయానికి మూలస్తంభంగా నిలిచిన నానమ్మపై ఉన్న అమితమైన భక్తిప్రపత్తులను చాటుకుంటూ దివ్య తన పరిశోధనా గ్రంథాన్ని తన నానమ్మ దివంగత వడ్లకొండ లక్ష్మీబాయికి అంకితమిచ్చారు. జీవితంలో ఎదురైన ప్రతి కష్టాన్ని, తుఫానును ఎంతో ధైర్యంతో, నిబ్బరంతో ఎదుర్కొన్న నిజమైన యోధురాలు తన నానమ్మ అని, కుటుంబం కోసం ఆమె చేసిన మోన త్యాగాలు, అచంచలమైన ఆత్మవిశ్వాసమే మహిళా శక్తిపై తనకు అవగాహన కలిగించాయని దివ్య భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. నానమ్మ చూపిన ప్రేమ, ధైర్యం, తనపై ఉంచిన నమ్మకమే ఈ రోజు తనను ఈ స్థాయిలో నిలబెట్టాయని ఆమె కొనియాడారు. మెట్‌పల్లి ప్రాంతానికి చెందిన ఒక సాధారణ యువతి విద్యా రంగంలో ఇంతటి ఉన్నత శిఖరాలను అధిరోహించడం, సామాజిక సమస్యలపై లోతైన పరిశోధన చేసి డాక్టరేట్ సాధించడమే కాకుండా, తన పరిశోధనను కుటుంబ మూలాలకు అంకితం ఇవ్వడం పట్ల పట్టణ ప్రజలు, పద్మశాలీ నాయకులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ దివ్యకు ఆదివారం ఘనంగా అభినందనలు తెలియజేసారు.

## సమాజ సేవే లక్ష్యంగా వాసవి క్లబ్ గ్రేటర్

**మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు**



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:** సమాజ సేవే లక్ష్యంగా వాసవి క్లబ్ గ్రేటర్ మెట్‌పల్లి కృషి చేస్తుందని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు అన్నారు. ఆదివారం క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవే లక్ష్యంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టిన క్లబ్ సభ్యులు సమాజానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ




కార్యక్రమంలో భాగంగా ఆరపేట శివాలయంలో భక్తుల సౌకర్యార్థం రెండు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. అలాగే గోశాలలో ఆవులకు ఎల్లప్పుడూ తాగునీరు అందుబాటులో ఉండేలా సిమెంట్ నీటి కుండీలను అందజేశారు. ప్రజలకు ఉపయోగపడేలా అత్యవసర సంప్రదింపు (ఎమర్జెన్సీ కాంటాక్ట్) నంబర్ల జాబితా, రక్తదాతల (బ్లడ్ డోనర్స్) జాబితాలను ఏర్పాటు చేశారు. విద్యలో ప్రతిభ కనబరిచిన మెరిట్ విద్యార్థులను ఘనంగా సన్మానించడంతో పాటు స్వాగత బోర్డును కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కొండూరి రాజేష్, జోన్ చైర్మన్ కోట కిరణ్ కుమార్, కార్యదర్శి గుండా శివ, కోశాధికారి కోటగిరి సంతోష్, ఎల్మి రవి, చిటిమెల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ సేవలను గ్రామాల్లో విస్తరిస్తాం

**అధ్యక్షులు తిరుపతి**



**మల్లాపూర్ ప్రభాతవార్త** మల్లాపూర్ మండల లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఎర్రవెల్లి తిరుపతిని ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లైన్స్ క్లబ్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసి సాల్వాతో సత్కరించి పేదవారికి మరింత సేవ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి కృష్ణారావు, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలా జలపతి రెడ్డి, కార్యదర్శిగా డాక్టర్ స్వామి, కోశాధికారిగా నాగిరెడ్డి, మెట్పల్లి అధ్యక్షులు వెలుమల శ్రీనివాసరావు డాక్టర్ ప్రసాద్ డాక్టర్ రాజగంగారాం లక్పత్ రెడ్డి 20 మంది సభ్యులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మాఫియాపై పోలీసుల కొరడా

**కిరాణా దుకాణాల గుట్టు రట్టు!**

**గోవిందరావు పేట, ప్రభాతవార్త** యువతను మత్తులో ముంచుతున్న డ్రగ్స్ మాఫియా ఆట కట్టించేందుకు ములుగు పోలీసులు రంగంలోకి దిగారు.



ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపీఎస్ ఉక్కుపాదం మోపడంతో, ఆదివారం గోవిందరావు పేట మండలంలోని చల్వాయి గ్రామంలో పోలీసుల మెరుపు దాడులు జరిగాయి. డీఎస్పీ రవీందర్ ఆదేశాలు, సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్సై తాజుద్దీన్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి కిరాణా దుకాణాలపై విరుచుకు పడ్డారు. దుకాణమా? డ్రగ్స్ అడ్డానా? గంజాయి, గుట్కా, నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్ముతూ యువత జీవితాలతో చెలగాటమాడుతున్నారా అని ప్రతి మూలనూ జల్లెడ పట్టారు. డాగ్ స్క్వాడ్ వాసన పసిగట్టి దుకాణాల గుట్టు రట్టు చేసింది.ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ దుకాణదారులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు: "ఇదే చివరి హెచ్చరిక. ఇంకొక్కసారి నిషేధిత సరుకు అమ్మినట్టు తేలితే ఊచలు లెక్కపెట్టాల్సిందే. క్షమాపణ ఉండదు."ప్రజలకు పిలుపు:మీ పిల్లల భవిష్యత్ మీ చేతుల్లోనే. మీ ఊరిలో ఎక్కడైనా గుట్కా, గంజాయి అమ్మకాలు కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయండి. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతాం" అని ఎస్సై స్పష్టం చేశారు.మత్తు మహమ్మారిని తరిమికొట్టే వరకు ఈ దాడులు ఆగవని, ఇది ఆరంభం మాత్రమేనని పోలీసులు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

## మెట్‌పల్లిలో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ

**పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు**



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ కూడలి వద్ద జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సార్వభౌమత్వం, జాతీయ సమైక్యత, దేశభక్తి భావాలను ప్రతి పౌరుడిలో పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఒంకార్ నవీన్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రైసుద్దీన్, సీనియర్ నాయకులు, సేవాదళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:

**వెల్మ కార్పొరేషన్ చైర్మన్ నర్సింగరావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి**



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:** మెట్‌పల్లి పట్టణంలోని 3, 4 వార్డుల్లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా భవిష్యత్ తరాలను పోలియో వ్యాధి నుంచి రక్షించవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తుల నరేష్, పందిరి రమేష్, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డా. అంజిత్ రెడ్డి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల బంగారు భవిత కోసం పోలియో చుక్కలు వేయించాలి

**పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా వేయించాలి**
**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



పిల్లల బంగారు భవిత కోసం తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. పోలియో వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని సుందరయ్య నగర్ అర్బన్ పీ హెచ్ సీ లో ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వం పల్స్ పోలియో ప్రత్యేక శిబిరం పెట్టి వ్యాక్సిన్ పంపిణీ చేస్తుందని తెలిపారు. పోలియో రహిత దేశమని, 0 నుంచి 5 ఏండ్ల లోపు పిల్లలకు తప్పకుండా వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. పోలియో రహిత దేశం అలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.పిల్లలు వ్యాక్సిన్ వేసుకుంటే భవిష్యత్తు లో కూడా పోలియో బారి నుంచి రక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లాలో మొత్తం ఐదేండ్లలోపు 41,147 మంది పిల్లలు ఉన్నారని, వారందరికీ జిల్లా వ్యాప్తంగా 393 బూత్ లు ఏర్పాటు చేసి వ్యాక్సిన్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయించామని వివరించారు. విద్యా శాఖ, జిల్లా సంక్షేమ శాఖ ప్రచారం, వైద్య ఆరోగ్య శాఖ వ్యాక్సిన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని రద్దీ ప్రాంతాల్లో వ్యాక్సిన్ వేస్తారని పేర్కొన్నారు. మరో రెండు రోజులు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్ వేస్తారని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే వ్యాక్సిన్ పిల్లలకు వేయించాలని, దీంతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉన్న పిల్లలు చదువు, ఆటల్లో రాణిస్తారని, వారి బంగారు భవితకు మేలు చేకూరుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, డీఎం హెచ్ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగేంద్ర బాబు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం అక్రమ తరలింపుపై కలెక్టర్ ఉక్కుపాదం

**ఐకేపీ, డీసీఎంఎస్, పీఏసీఎస్ నిర్వాహకులు సహా 7 గురు ఉద్యోగుల తొలగింపు**
**జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు.. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్ట్ బ్లాక్‌లిస్ట్**
**అదనపు కలెక్టర్ నివేదిక రాగానే మరిన్ని కఠిన చర్యలు**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**

ప్రభుత్వ ధాన్యం అక్రమ తరలింపు వ్యవహారంలో బాధ్యులపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే క్రిమినల్ కేసులు నమోదు చేసిన అధికారులు, తాజాగా శాఖాపరమైన చర్యల్లో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగుల తొలగింపు, సస్పెన్షన్ వేటు వేశారు. పర్యవేక్షణ లోపించినందుకు ఏకంగా జిల్లా స్థాయి అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం కలకలం రేపింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ కఠిన ఆదేశాలు జారీ చేశారు.

ధాన్యం దారిమళ్లింపునకు సహకరించిన, నిర్లక్ష్యంగా వ్యవహరించిన కింది స్థాయి సిబ్బందిపై జిల్లా యంత్రాంగం వేటు వేసింది.

కోనరావుపేట మండలం మల్కపేట ఐకేపీ సెంటర్ బుక్ కీపర్ జంగిటి శ్రీనివాస్, సంబంధిత ఐకేపీ వీఓఏ పి. పర్శరాములును ఉద్యోగం నుండి తొలగించారు. ఐకేపీ సీసీ శ్రీదేవిని సస్పెండ్ చేశారు. రుద్రంగి డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు గడ్డం స్వామి, బద్దెనపల్లి పీఏసీఎస్ నిర్వాహకుడు గాజుల నవీన్లను విధులనుంచి తొలగించారు. జిల్లా పౌర సరఫరాల శాఖలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు రాజశేఖర్, వేణులను ఉద్యోగాల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కోనరావుపేట మండల ఏపీఎం రాజేశం, సిరిసిల్ల పీఏసీఎస్ సెక్రటరీ బి. నరేష్ లపై సస్పెన్షన్ వేటు పడింది.

**జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు..**

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పర్యవేక్షణ లోపం వహించినందుకు గాను ఏకంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి , పౌర సరఫరాల సంస్థ మేనేజర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి , జిల్లా సహకార అధికారి (డీసీవో ) లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అలాగే, ధాన్యం రవాణాలో అక్రమాలకు పాల్పడిన ఆదిత్య లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేసి, సదరు సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టారు.

మానాల గ్రామంలో గడ్డం స్వామి (అలియాస్ గడ్డం నర్సా రెడ్డి) కి చెందిన అగ్రోస్ రైతు సేవా కేంద్రం యొక్క ఫెర్టిలైజర్ సీడ్ లైసెన్సులను రద్దు చేశారు. అలాగే అక్రమాల్లో భాగస్వామ్యమున్నట్లు భావిస్తున్న వేములవాడలోని మల్లికార్జున రైస్ మిల్ పారిశ్రామిక లైసెన్స్ రద్దుకు సంబంధించి నోటీసులు జారీ చేశారు. సిరిసిల్ల ఆర్డీఓ నేతృత్వంలోని కమిటీ విచారణ ఆధారంగా తదుపరి చర్యల కోసం నివేదికను పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు పంపించనున్నారు. "ధాన్యం దారి మళ్లింపు అంశంపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూర్తి స్థాయి విచారణ జరుపుతున్నారు. ఆ విచారణ నివేదిక అందిన వెంటనే, ఈ కుంభకోణంలో సంబంధమున్న మరికొందరు బాధ్యులపై ఇంకా కఠిన చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

## పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులుగా రాంరెడ్డి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని రామోజీపేట పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులుగాయాళ్ల రాం రెడ్డి ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.సభ్యులు కంసాల లచ్చయ్య,పలుమారి రవి,పలుమారి నరసయ్య,బెజ్జంకి రాజమల్లు,చొప్పరి నర్సయ్య,పెండల ఐలయ్య,బైరి స్వామి,పెండల పెద్ద రాజయ్య,పెండల పర్శరాములు,కార్యదర్శి బెజ్జంకి ప్రశాంత్,చాట్ల స్వామి ఉన్నారు.సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని రాంరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోసూపర్ వైజర్,సతీష్,పాడి రైతులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

**మిర్యాలగూడ, 29 జూన్ 28 ప్రభాతవార్త**



అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన సర్ (స్పెషల్ ఇంటెన్సివే రి విషన్ ) అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సంఘం చేపట్టిన సర్ కార్యక్రమాన్ని బీ ఎల్ వో లు బాధ్యతాయుతంగా నిర్వహించాలని అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని కోరారు. క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి అర్హులైన ప్రతీ ఒక్కరిని ఓటర్ల జాబితాలో చేర్చాలన్నారు. మార్పులు, చేర్పులు తొలగింపులు వంటి అంశాల్లో ప్రజలకు సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ఆ దిశగా నాయకులు కార్యకర్తలు బీఎల్ వో లు సమన్వయమ్తో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, బీ ఎల్ వో లు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

## కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ, మహంకాళమ్మ బోనాలు



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో గ్రామ కాపు సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలు పోచమ్మ, మహంకాళమ్మ బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో డప్పు చప్పుళ్లతో శివశక్తుల పూనకం తో ఘనంగా బోనాలు తీసి నైవేద్యం సమర్పించారు.వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామం పాడి పంటలు పశు సంపాదలతో కళకళ లాడాలని కుల బంధవులు కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు గ్రామ మాజి సర్పంచ్ లు చల్ల సరోజన నారాయణ,బొల్లం రేణుక వెంకటేశం,మున్నూరు కాపు సీనియర్ నాయకులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక శ్రమదానం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో ఆదివారము సామూహిక శ్రమ దాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చేకూటి మహేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని రోడ్లు, మురికి కాలువలను శుభ్రం చేశారు. పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన సమాజం అనే నినాదంతో గ్రామానికి చెందిన ప్రజలు ముందుకు కదిలారు. స్వయంగా తమ ఇంటి ముందున్న వీధులను, మురుగు కాలువలను వారే శుభ్రం చేసుకుని ఆదర్శంగా నిలిచారు. ఉదయాన్నే చేతిలో ఊడ్చే చీపుర్లు, పారలు పట్టుకుని వీధుల్లోకి వచ్చిన ప్రజలు, రోడ్లపై పేరుకుపోయిన చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించారు. గ్రామస్తుల కృషితో ప్రధాన వీధులన్నీ సరికొత్తగా మారాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలకు ప్రాధాన్యతనిస్తూ, పరిసరాలను అద్దంలా తీర్చిదిద్దారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతని అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. మండలంలోని పలు గ్రామాలలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. మండల వ్యాప్తంగా 95 శాతం వరకు పల్స్ పోలియో విజయవంతమైనట్లు వైద్యాధికారి అభినయ్ తెలిపారు. వివిధ గ్రామాలలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచులు పాలకవర్గ సభ్యులు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాలలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

**పాల్గొన్న మాజీ మంత్రివర్యులు**

**బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ**

**తాటిపర్తి జీవన్ రెడ్డి**

రాయికల్ ప్రభాతవార్త:



ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి పురస్కరించుకునిఈరోజు ఇటిక్యాల గ్రామంలో ముదిరాజ్ సోదరులు ఆడబిడ్డలకు అందరికీ కూడా బోనాలు తీసి ఆ పెద్దమ్మ తల్లి ఆశీర్వచన కొరకు ఆరాధించడం ముదిరాజులతో పాటుగా సమాజంలో అందరం కూడా పెద్దమ్మతల్లి అందరికీ ఆత్మవిశ్వాసం ఆత్మ ధైర్యం నింపేది ఆ పెద్దమ్మతల్లిముదిరాజ్ సోదరులు కాయ కష్టానికి ప్రతీవారి జీవితమంతా ఆడ మగ అందరూ కూడా కాయకష్టం తోని పొలాలు కాయకూరలు ఉత్పత్తి చేయడం వాటిని విక్రయింప చేయడం ద్వారా వారు ఉపాధి పొందుతుంటారుసోదరులకు ప్రభుత్వ పరంగా కల్పించవలిసిన సంక్షేమ కార్యక్రమాలు కల్పింపచేయడానికి కృషి చేయవలసిన బాధ్యత అందరిపై ఉంటుందిఒక విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న వారు ముదిరాజ్ సోదరులు ఇటువంటి ముదిరాజ్ సోదరులకు ప్రభుత్వపరంగా విద్యా ఉద్యోగాలలో వారికి ఆశించిన మేరకు అవకాశాలు లభించకపోవడం బాధాకరంగతంలో ముదిరాజ్ సోదర వర్గాన్ని బీసీఏలో కలిపినట్టయితే వారికి మెరుగైనటువంటి విద్య ఉపాధి అవకాశాలు లభించబడతాయని భావించి ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి ఉందగా బీసీ ఏ లో కలిపే విధంగా నిర్ణయం చేశారు తదుపరి అది న్యాయస్థానంలో నిలిచిపోవడం అమలుకు నోచుకోలేకపోవడం బాధాకరంతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి కేసీఆర్ గారు బలహీన వర్గాల సంక్షేమం కాంక్షి ంచి కులవృత్తులను ప్రోత్స హించే విధంగా ఏ కులవృత్తి అయిన వృత్తిపై వారికే హక్కులు కల్పింప చేయబడే విధంగా ప్రభుత్వపరంగా చర్యలు చేపట్టడం వారికి తోడ్పడడం గమనిస్తున్నాంభవిష్యత్తులో సామాజికంగా వెనుకబాటు గురవుతున్నటువంటి బలహీన వర్గాలకు వాళ్లందరికీ వారి కులవృత్తులు ప్రోత్స హింప చేయడం ప్రజా ప్రతినిధుల బాధ్యతగా భావించాలిపెద్దమ్మ తల్లి దీవెనలు యావత్ సమాజంపై ఉండాలి అని కోరుతున్నాను

## ఆవాస విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.. 




సేవా భారతి ఆధ్వర్యంలో గ్రామీణ నిరుపేద, దళిత విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన వాల్మీకి ఆవాస విద్యార్థులకు జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ తాటిపర్తి రాజేందర్ రెడ్డి లావణ్య దంపతులు పాఠశాల యూనిఫార్మ్స్ అందజేశారు. అమెరికా లో ఉన్న రాజేందర్ రెడ్డి కూతురు మార చరిష్మారెడ్డి సచిన్ రెడ్డి దంపతుల కుమారుడు చి. వేద్విక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాజేందర్ రెడ్డి ఆవాసంలోని 65 మంది విద్యార్థులకు రూ.50,000 విలువచేసే దుస్తులను ఆదివారం ఆవాసంలో నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా వాల్మీకి ఆవాసం కార్యదర్శి నందెల్లి మదన్మోహన్ రావు మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద, నిరక్షరాస్య కుటుంబాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేసి వాల్మీకి ఆవాసంలో ఉచిత విద్య, వసతి తో పాటు ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. సమాజంలోని దాతల సహకారంతో ఆవాస విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి, సంస్కారంతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. తాటిపర్తి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆవాస కమిటీ సభ్యులు టీవీ సూర్యం, బెజ్జంకి సంపూర్ణ చారి, చిత్తారి మధుకర్ గౌరిశెట్టి హరీష్, ఆవాస ఆత్మీయులు బెజ్జంకి లక్ష్మ ణ్, మ్యాన మహేష్, వెంకటేశ్వరరావు, సుకుమార్ రావు,ఆవాస ప్రముఖ్ సుద్దాల మల్లేశం పాల్గొన్నారు.

## 37 ఏళ్ల తర్వాత ఒకే చోట చేరిన బాల్య స్నేహితులు



**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**జగిత్యాల మండలం రూరల్ పోలాస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ ఆదివారం 1988-89 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల కలయికతో సందడిగా మారింది.దాదాపు 37 వసంతాల సుదీర్ఘ విరామం తర్వాత,ఆనాటి క్లాస్‌మేట్స్ అంతా ఒకేచోట చేరి అప్పటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు.సుదూర ప్రాంతాలైన అమెరికా నుండి సైతం పూర్వ విద్యార్థి జన్మంచి కృష్ణమూర్తి ఈ వేడుక కోసం ప్రత్యేకంగా తరలిరావడం విశేషం.ఈ మధుర కలయికలో దాదాపు 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని,ఒకే బల్లపై కూర్చున్న రోజులను,గురువుల బోధనలను గుర్తుచేసుకుంటూ కాసేపు బాల్యంలోకి వెళ్ళిపోయారు. ఆనాటి ప్రధానోపాధ్యాయులు ఎండి.నమీయుద్దీన్,ఉపాధ్యాయులు వేముల జనార్ధన్,ముదుగంటి సుధాకర్ రెడ్డి,కసోజ్జుల సుధాకర్,బాలసంకుల మనోహర్‌లు ఈ కార్యక్రమానికి హాజరై,నాటి విద్యార్థుల క్రమశిక్షణను గుర్తుచేస్తూ ఆశీస్సులు అందించారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించి,జ్ఞాపికలను అందజేస్తూ కృతజ్ఞత చాటుకున్నారు.అనంతరం అందరూ కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. గ్రూప్ ఫొటోలు దిగుతూ,మళ్లీ త్వరలోనే కలుసుకోవాలనే ఆకాంక్షతో,సహపంక్తి భోజనాల అనంతరం ఒకరికొకరు వీడ్కోలు పలుకుతూ ఈ వేడుకను ముగించారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించి పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం జగిత్యాల పట్టణంలోని మోతెవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ దేశం పోలియో నిర్మూలనలో చారిత్రాత్మక విజయాన్ని సాధించినప్పటికీ, ఆ విజయాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.పోలియో చుక్కలు పూర్తిగా సురక్షి తమైనవని, పిల్లల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత అవసరమని తెలిపారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలియో రహిత భారతదేశాన్ని శాశ్వతంగా కొనసాగించేందుకు ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. పోలియో రహిత జగిత్యాల జిల్లాగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలియో కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు.తల్లిదండ్రులు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు, పోలియో బూత్‌లలో కార్యక్రమం సజావుగా కొనసాగుతోందని తెలిపారు.చిన్నారుల ఆరోగ్య రక్షణలో ఎలాంటి నిరక్ష్యాన్నికి తావు ఇవ్వబోమన్నారు. ప్రజలు అపోహలను నమ్మకుండా ఆరోగ్య సిబ్బంది సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లల భవిష్యత్తు ఆరోగ్యవంతంగా ఉండేందుకు పోలియో చుక్కలు అత్యంత ప్రభావవంతమైన రక్షణ అని వివరించారు.ఆరోగ్య శాఖ సిబ్బంది సేవలను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ అభినందించారు.జిల్లాలోని అన్ని మండలాల్లో పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ప్రతి పోలియో బూత్ వద్ద అవసరమైన మందులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని వెల్లడించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సుజాత, వైద్యులు, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



## తెలంగాణ ఉద్యమకారుల భూ పోరాటం విజయవంతం చేయాలి

**ఉద్యమకారుల భూ పోరాట పోస్టర్ ఆవిష్కరణ**

జగిత్యాల టౌన్ ప్ర వార్త:



తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం జూలై 2న హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల భూ పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు జగిత్యాల నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల భూ పోరాట పోస్టర్‌ను తెలంగాణ రక్షణ సేన జగిత్యాల జిల్లా నాయకుడు నీలగిరి రాజేందర్ మరియు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్పర్సన్ భోగే పద్మ సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సమస్యల పరిష్కారం, భూ హక్కుల సాధన కోసం జూలై 2వ తేదీన హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో భారీ స్థాయిలో భూ పోరాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులు, ఉద్యమ సంఘాల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమం, భూ హక్కుల పరిరక్షణ, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ పోరాటం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, గౌరవం, హక్కులు దక్కే వరకు పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఉద్యమకారుల ఐక్యతతోనే తమ లక్ష్యాలను సాధించగలమని, అందరూ సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు ఇంతియాజ్, శ్రీధర్, ఉద్యమ నాయకులు పోతు కనకయ్య, దుస్స రవీందర్, సయ్యద్ రజాక్, దేవా, అనసూర్య, అవదుర్తి కళావతి, బొమ్మిడి లక్షి ్మ తదితర తెలంగాణ ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి:

జగిత్యాల టౌన్,ప్ర వార్త:

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు గుడిసెల రమేష్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కట్కూరి మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.జూన్ 29 హైదరాబాద్ లోని రాష్ట్ర ఐ !! పి ఆర్ కార్యాలయం వద్ద నిర్వహించే "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని దళిత, గిరిజన జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనాలని కోరారు.రాష్ట్ర నాయకులు నరసాపురం రవీందర్ మాట్లాడుతూ, అర్హులైన జర్నలిస్టులందరికీ ఎలాంటి వివక్ష లేకుండా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు సామాజిక వర్గాల ఆధారంగా వివక్ష చూపకుండా సమాన న్యాయం పాటించాలని అన్నారు. అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్, యూట్యూబ్, డిజిటల్ మీడియా, స్థానిక ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసి వారి సేవలకు గుర్తింపు ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు గంగాధర్, మధుసూదన్, నక్క సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రేపు హైదరాబాద్‌లోని రాష్ట్ర ఐ పి ఆర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న దళిత, గిరిజన జర్నలిస్టులందరూ ఐక్యంగా తరలిరావాలని అసోసియేషన్ నాయకులు పిలుపునిచ్చారు.

# ప్రత్యేక ఓటర్ జాబిత సవరణలో ప్రజలు భాగస్వాములు కావాలి ..

**మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి..**

**.. 8 మంది కోఆర్డినేటర్లుగా నియామకం..**

*మానకొండూర్, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ( సర్ ) కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని మానకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.



మానకొండూర్ మండలంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేపట్టాలని మానకొండూరు శాసనసభ్యులు ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మండలంలోని 78 బూతులకుగాను బి ఎల్ ఏ ల వనితీరు పర్యవేక్షి ంచేందుకు గాను మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలను ఎనిమిది మందని కోఆర్డినేటర్లుగా నియమించడం జరిగిందన్నారు. మండల కోఆర్డినేటర్లు గా మాడ తిరుపతి రెడ్డి, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, మర్రి ఓదెలు యాదవ్,రామిడి తిరుమల్ రెడ్డి, కొండ్ర సురేష్, బొంగోని సునీల్ గౌడ్, ఎడ్ల శ్రీధర్, రామ్మేని వెంకటరమణ ను నియమించినట్లు తెలిపారు. మండల ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# సర్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ దుష్ప్రచారాలను నమ్మకండి...

**మానకొండూర్ నియోజకవర్గ బి ఎల్ ఏ I ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి.**

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఓటర్ జాబితా పై దేశావ్యాప్తంగా జరుగుతున్న ఎస్ఐఆర్ (ప్రత్యేకమైన సమగ్ర సవరణ) లో భాగంగా మానకొండూర్ నియోజకవర్గం లో ఇంటింటికి జరుగుతున్న సర్వే పై



కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఎస్ఐఆర్ మానకొండూర్ నియోజకవర్గ బీఎల్ఏ 1,బీజేపీ రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి ఓటర్లతో పేర్కొన్నారు.ఆదివారం తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ గ్రామం లో జరుగుతున్న ఎస్ఐఆర్ సర్వే కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియ లో భాగంగా ఓట్లు తొలగించబడతాయని కొన్నిచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు అంటున్నారని అన్నారు. కేవలం వారి అవగాహనా రాహిత్యం వల్లనే ఇలాంటి ప్రచారాన్ని చేస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా గ్రామం లోని ఓటర్ ఇంటికి వెళ్లి ఓటు మ్యాపింగ్ తో పాటుగా జరుగుతున్న ప్రక్రియ ను తెలుసుకున్నారు.ప్రతీ బూత్ ల వారిగా నియమించిన బీఎల్ఏ2 లు బీఎల్ఓ లకు అందుబాటులో ఉండాలని సూచించారు.చనిపోయిన వారి ఓట్లు మరియు నకిలీ ఓట్ల పై ప్రత్యేక శ్రద్ద వహించాలని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ పై అలసత్వం వహించినట్లు తెలిస్తే జిల్లా పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని అన్నారు. ఓటు సవరణ చేసుకున్న ఓటర్లకు, సర్వే లో పాల్గొని బీఎల్ఓ లకు సహకరిస్తున్న బీజేపీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఓ గంగు మల్లేశం,మండల బీజేపీ మాజీ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జి సుగుర్తి జగదీశ్వరాచారి,సీనియర్ నాయకులు వేల్పుల ఓదయ్య, బూత్ అధ్యక్షులు కోతి రాజు, రేగూరి సుగుణాకర్,సొన్నాకుల రాజు,బీఎల్ఏ2 సిద్ధ చిరంజీవి పాల్గొన్నారు.

# రేణికుంటలో పల్స్ పోలియో

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఐదు సంవత్సరాల లోపు చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమాని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను తప్పనిసరిగా పోలియో బూత్‌లకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలాని,ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా అందరూ సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలాని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి వార్డు సభ్యులు బోయిని శంకరయ్య, కనపర్తి చంద్రశేఖర్ బావండ్ల ప్రవీణ్, బివిలీ పద్మ ఆశాకార్యకర్తలు, ఎలుక విజయలక్ష్మి ఆ కర అరుణ అంగన్‌వాడీ సిబ్బంది, నల్లాల రజిత ల్యాగల స్వరూప గ్రామ గ్రామ పెద్దలు పండుగ బాలరాజ్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# సుందరగిరి పాలకేంద్రం చైర్మన్ గా పిట్టల తిరుపతి

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండలం సుందరగిరి పాల ఉత్పత్తిదారుల సంస్థ (కరీంనగర్ డెయిరీ) ఆవరణలో ఆదివారం రోజున నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలు అంశాలను చర్చించిన అనంతరం జరిగిన డెయిరీ చైర్మన్



ఎన్నికల్లో పిట్టల తిరుపతి ని ఎన్నుకోవడం జరిగింది. వీరితో బాటు ఇద్దరు నూతన డైరెక్టర్లు గా పత్తేం రమేష్, మెడబోయిన తిరుపతి లను కూడా ఎన్నుకోవడం జరిగింది. తనపై నమ్మకం ఉంచి నేటితో సుందరగిరి డెయిరీ చైర్మన్ గా మూడవ సారి ఎన్నుకున్న డైరెక్టర్లకు తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ డైరెక్టర్లు, పాలఉత్పత్తి దారులు, గ్రామస్థుల సహకారం తో కరీంనగర్ జిల్లాలో ప్రతి సంవత్సరం సుందరగిరి పాల కేంద్రాన్ని నెంబర్ వన్ స్థానం లో ఉంచుతున్న సందర్భంగా అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చింతపూల నాగయ్య, సూపర్ వైజర్లు అప్పాల మల్లయ్య,సీత రవి డైరెక్టర్లు గందే రమేష్, గందే శ్రీనివాస్, గండికోట చిన్న శ్రీనివాస్, బట్టు మల్లయ్య, శ్రీమూర్తి శ్రీనివాస్, పెసరి శ్రీనివాస్, ఎనగంధుల శారద డెయిరీ కార్యదర్శి మెడబోయిన శ్రీనివాస్ సిబ్బంది వెంకటేష్, గంగరాజు, రాజకుమార్, పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

*గోదావరిఖని, ప్రభాతవార్త:*


ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని సిపిఐ ఫ్లోర్ లీడర్, 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య కోరారు. పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎల్‌బీనగర్‌లోని సిపిఐ జెండా వద్ద నిర్వహించిన పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాణి, ఆశా కార్యకర్త సరస్వతి, ఆర్పీలు భాగ్య, సరోజ్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**21వ డివిజన్‌లో పల్స్ పోలియో**

ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడాలని 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ కోరారు. ఆదివారం లక్ష్మీపురం పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ మానికేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, "రెండు చుక్కలు-జీవితకాల రక్షణ" అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేర్చాల్సి న అవసరం ఉందన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అలాగే ఇంటింటికీ వచ్చే ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు."ఒక్క బిడ్డ కూడా మిస్ కాకూడదు" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.కార్యక్రమంలో సీహెచ్‌వో పారిజాతం, ఏఎన్ఎం అనూష, బండి సాయి, యాదన్న, పెద్ద మల్లేశం, మహిళా సంఘాల సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



# ఘనంగా జూలపల్లిలో ఆత్మీయ సమ్మేళనం!!

*జూలపల్లి,ప్రభాతవార్త:*

కాలం మారినా, బాధ్యతలు పెరిగినా బాల్య స్నేహంలోని మాధుర్యం ఎప్పటికీ చెరిగిపోదని నిరూపించారు.జూలపల్లి పూర్వ విద్యార్థులు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాయ్స్, గర్ల్స్) 2005 06



విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం (రీయూనియన్) ఆదివారం స్థానిక గోల్డెన్ ఫంక్షన్ హాల్లో అత్యంత ఘనంగా నిర్వహించారు.దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఒకే వేదికపైకి చేరిన నాటి క్లాస్‌మేట్స్,తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. జ్ఞాపకాల పల్లకిలా... ఆత్మీయ ఆలింగనాలు!! ఉద్యోగాలు, వ్యాపారాలు, కుటుంబ బాధ్యతలతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన నాటి మిత్రులంతా ఆదివారం ఒకే చోట కలవడంతో ఫంక్షన్ హాల్ అంతా పండగ వాతావరణం సంతరించుకుంది.గుర్తుకొచ్చిన బాల్యం స్కూల్ రోజుల్లోని చిలిపి చేష్టలు, క్లాస్ రూమ్ ముచ్చట్లు,గురువుల బోధనలు,ఆటపాటలను ఒకరికొకరు పంచుకుంటూ నాటి మధుర స్మృతుల్లోకి జారుకున్నారు. భావోద్వేగ క్షణాలు ఇన్నేళ్ల తర్వాత ఒకరినొకరు చూసుకోవడంతో ఆత్మీయ ఆలింగనాలు,ఆనందబాష్పాలతో వాతావరణం ఎమోషనల్‌గా మారింది. సందడిగా వేడుకలు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించిన పూర్వ విద్యార్థులు,పాత పాటలకు నృత్యాలు చేస్తూ, గ్రూప్ ఫొటోలు,సెల్ఫీలతో సందడి చేశారు. స్నేహ బంధం అమూల్యం..! "ఇన్నేళ్ల తర్వాత మా దోస్తులందరినీ ఒకే వేదికపై చూడటం చాలా ఆనందంగా ఉంది.ఉద్యోగ రీత్యా ఎంత ఎత్తుకు ఎదిగినా, స్కూల్ ఫ్రెండ్స్ మధ్య ఉండే ఆప్యాయతే వేరు.ఈ రోజు మా జీవితంలో మరువలేని రోజు" అని పూర్వ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం కేవలం ఒక కలయికలా కాకుండా, నాటి అనుబంధాలను మళ్లీ చిగురింపజేసేలా సాగింది.ఇకపై కూడా ప్రతి ఏటా కలుస్తూ, ఒకరికొకరు అండగా నిలవాలని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సాయం అందించాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. మళ్లీ త్వరలోనే కలుద్దామనే నమ్మకంతో, బరువెక్కిన హృదయాలతో మిత్రులంతా ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో కాలిబూడిదైన హోటల్ సామాగ్రి

*పెద్దపల్లి, ప్రభాతవార్త:*

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ మెస్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్థానిక చీకురాయి ఎక్స్ రోడ్ వద్ద గల ఈ హోటల్‌లో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఎవరూ లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యింది. దీంతో మంటలు వ్యాపించాయని యజమాని అయిత పరమేశ్వర్ తెలిపారు. అగ్నిప్రమాదం సంభవించడంతో చుట్టుపక్కల గమనించి వెంటనే స్థానిక ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారని తెలిపారు. దీంతో హుటాహుటిన ఎస్ ఎఫ్ ఓ కె.రాజేందర్, ఎల్ ఎఫ్ ఇ.మహేందర్, డి ఓ పి బి.ఆశిష్, ఎఫ్ ఎంలు బి.దయాకర్, డి.సాయి విజ్ఞేష్ అక్కడికి చేరుకొని మంటలను పూర్తిగా అరికట్టారని తెలిపారు. గత 10 సంవత్సరాల నుండి తాను ఇక్కడ మెస్ నిర్వహిస్తున్నానని, ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో హోటల్ లోపల ఉన్న సామాగ్రి, ఫర్నిచర్, రైస్ పూర్తిగా కాలిబూడిదయ్యాయని యజమాని పరమేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం వల్ల తనకు సుమారు 4 నుంచి 5 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన జీవనోపాధిని కోల్పోయానని, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు, కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పందించి ప్రభుత్వం తరుపున తనను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.



## అంబేద్కర్, పూలే భవన నిర్మాణ సాధనకై నిరసన దీక్షలకు పిలుపు

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే, బి.ఆర్. అంబేద్కర్ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ



స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన దీక్షలు చేపట్టనున్నారు. 2018లో రూ. కోటి నిధులతో శంకుస్థాపన జరిగిన ఈ భవన పనులు పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయి. గత ప్రభుత్వంతో పాటు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు, ఇంచార్జీల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో ఈ పోరాటానికి పిలుపునిచ్చారు. భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యే వరకు ప్రతిరోజూ జరిగే ఈ దీక్షల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు వేల్పుల ప్రభాకర్ కోరారు.

## హుజురాబాద్‌లో మన్ కీ బాత్ వీక్షణ...

### -- ఓటర్ల జాబితా సవరణపై గంగాడి కృష్ణారెడ్డి సమీక్ష

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ... ప్రధాని ప్రసంగించిన ఆత్మనిర్భర్ భారత్, రక్షణ రంగ ప్రగతి, వనరుల



పొదుపు, జల సంరక్షణ (క్యాచ్ ది రెయిన్), ప్రజా రవాణా వినియోగం, పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన వంటి అంశాలను కొనియాడారు. అనంతరం ఆయన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై బూత్ స్థాయి ప్రతినిధులు (బిఎల్ఏ 2), శక్తి కేంద్రాల ఇంచార్జీతో కీలక సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఓటరు నమోదు, తప్పుల సవరణలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అర్హులైన వారి పేర్లు ఓటర్ల జాబితా నుండి తొలగించబడకుండా బూత్ కమిటీలు అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు తుర్పాటి రాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గుర్రాల నిర్మల రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## డిగ్రీ తొలి ఏడాది ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

202627 విద్యా సంవత్సరానికి గాను గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ( అంబేద్కర్ స్టడీ సెంటర్ కోడ్-055)లో బీఏ, బీకాం, బీఎస్సీ తొలి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ వై. సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జైకిషన్ ఓఝా సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా , ఓపెన్ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు నేరుగా ప్రవేశాలు పొందవచ్చని పేర్కొన్నారు. అడ్మిషన్ ఫీజు చెల్లించేందుకు చివరి తేదీ ఆగస్టు 7గా నిర్ణయించినట్లు తెలిపారు. ఫీజును టీఎస్ ఆన్‌లైన్ లేదా మీసేవ కేంద్రాల ద్వారా చెల్లించవచ్చన్నారు.ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 7382929655 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## చిన్నారుల ఆరోగ్యమే మన బాధ్యత

**ఓదెల,ప్రభాతవార్త:**



ఓదెల మండలంలో అన్ని గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమాలలో వైద్య అధికారులతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్ లు పాల్గొని 0నుండి 5 సంవత్సరాల చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు ఓదెల మండల కేంద్రంలో ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్ పాల్గొని చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు అనంతరం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పోలియో రహిత తెలంగాణ లక్ష్యమని అదేవిధంగా చిన్నపిల్లల ఆరోగ్యమే మన అందరి బాధ్యత అని వారన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్స్ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు

## నేత్రదాత బిక్షపతి సంస్మరణ సభ.

**ఓదెల,ప్రభాతవార్త:**

ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత ఐలు బిక్షపతి సంస్మరణ సభను వారి స్వగృహంలో నిర్వహించారు వారి కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు కుటుంబ సభ్యులు భార్య సరోజన కూతుర్లు అల్లుండ్లు తాళ్లపల్లి శ్రావణి రాకేష్, గట్టు శ్వేత మహేష్. అయిలు సంధ్య లకు సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మేరుగు సారంగం క్యాతం మల్లేశం ఐలు సంతోష్ ముంజాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓదెలలో పల్స్ పోలియో

**ఓదెల,ప్రభాతవార్త:**

ఓదెల మండలం కేంద్రంలో 0నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ప్రారంభించారు అనంతరం సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని నిండు జీవితానికి రెండు చుక్కలు అని అన్నారు.ఓదెల లోని సబ్ పీహెచ్ సీ సెంటర్, మల్లికార్జున నగర్ తో పాటు రైల్వే స్టేషన్ పరిసరాలలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ వార్డ్ సభ్యులు ముద్దసాని కిరణ్ ఏఎన్ఎం కృష్ణవేణి ఆశా వర్కర్ అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాప న

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో ఆదివారం రోజున పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దాత మేకల రమాదేవి రాజమోళి లను సర్పంచ్, గ్రామ పాలకవర్గం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూర ప్రభుదాస్,ఉప సర్పంచ్ ఆవుల శ్రీనివాస్,తమ్మునవేని భూమయ్య,బండారి శ్రీకాంత్, విసారపు రాజు,చీకట్ల కుమార్, సంపత్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**రామగిరి ప్రభాతవార్త**

చిన్నారుల నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలు ఎంతో ముఖ్యమని మండల వైద్యాధికారి ప్రదీప్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమం ఆయా గ్రామ సర్పంచులు ప్రారంభించారు. పన్నూరు గ్రామపంచాయతీ లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని డాక్టర్ ప్రదీప్ కుమార్ సందర్శించి మాట్లాడారు. 0 5 లోపు వయస్సు గల పిల్లలు మండలంలో 3128, మంది చిన్నారులకు గాను 2995 మందికి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందని దీంతో మండలంలో 95.7 శాతం పూర్తయిందని ఇంకా 133 మంది మిగిలిన చిన్నారులకు సిబ్బంది ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో చుక్కలు వేసి 100 పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించి వారి బంగారు భవిష్యత్తుగా మార్చాలని తల్లిదండ్రులకు సూచించారు.

హుజూరాబాద్ వార్త

## మాదిగల అభ్యున్నతే లక్ష్యం

**గోదావరిఖని, ప్రభాత వార్త:**

మాదిగ సమాజం సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ రంగాల్లో మరింత పురోగతి సాధించేలా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని మాదిగ మహాశక్తి నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఎస్టీపీసీలో నిర్వహించిన



మాదిగ మహాశక్తి ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు.సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు యువత విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. హక్కుల సాధనతో పాటు సమాజ పురోగతికి అందరూ బాధ్యతగా పనిచేయాలని అన్నారు.ఈ సందర్భంగా సామాజిక సేవలో విశేషంగా కృషి చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, మడిపల్లి మల్లేష్ నాయకులు ఆత్మీయంగా సన్మానించారు. శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సన్మానం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కార్యక్రమంలో మాదిగ మహాశక్తి రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ ప్రాంతాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమాజ అభ్యున్నతికి ఐక్యంగా ముందుకు సాగాలని సమావేశం తీర్మానించింది.

## ఘనంగా పెద్దమ్మతల్లి పట్నాల మహోత్సవం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

మండలంలోని అల్లీపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి పట్నాల



మహోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని, మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్‌కు ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోదాటి సాయి కిరణ్,పలు గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం.

..సుల్తానాబాద్,ప్రభాతవార్త :




సుల్తానాబాద్ రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియను ఏ. బుచ్చిరెడ్డి, అబ్దుల్ ఖాలీక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా ఏ. రామేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి ప్రకాష్‌రావు (పెద్దన్న) ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎం. రవీందర్, గేమ్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా డి. రమేష్, ఆర్థిక కార్యదర్శిగా వై. శ్రీధర్ ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎం. రాజేంద్ర ప్రసాద్, డి. దామోదర్‌రావు, వీ. రామ్మూర్తి, కే. మైసయ్య, ఎం. ప్రవీణ్‌కుమార్, వి. లక్ష్మణ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడు ఏ. రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, క్లబ్ సభ్యులకు ఆరోగ్యకరమైన వినోద కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు క్లబ్ సభ్యులు, పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణం అవసరం

జూలపల్లి,ప్రభాతవార్త:



పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని అబ్బాపూర్ గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఆదివారం జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు చిన్నారికి పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అబ్బాపూర్ గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి,వారి ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామ ప్రజలను కోరారు.గ్రామంలోని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత తెలంగాణే లక్ష్యం

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవా



పోలియో రహిత తెలంగాణ లక్ష్యమని మండల మాజీ అధ్యక్షుడు గోపగోని సారయ్య గౌడ్ అన్నారు మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శిశువుకు తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బంగారి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, ఇప్పలపల్లి సర్పంచ్ జిన్న రాంచంద్రం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు మనందరి బాధ్యత

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు మనందరి బాధ్యత అని రాగినేడు గ్రామపంచాయతీ సర్పంచ్ సోమకుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నారికి చుక్కల మందు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 05 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలన్నారు. రెండు చుక్కలు జీవితానికి రక్షణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఆరోగ్యమైన పిల్లలు, ఆనందమైన కుటుంబం, అభివృద్ధి చెందిన గ్రామమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల పరిదిలోని అన్ని గ్రామాలలో ఇంటెన్సి ఫైడ్ పల్స్ పోలియో ఇమ్యునైజేషన్,పోలియో బూత్ లలో 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ టీకాలు వేయడం జరిగింది.జూలపల్లి మండలంలోని 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లల సంఖ్య 2248 గాను, ఆదివారం రోజున 2189 పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ తేదీ: 29/06/2026 నుండి 30/06/2026 వరకు హౌస్ టు హౌస్ సర్వే చేసి,పోలియో చుక్కలు వేసుకోని పిల్లలకు, పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలియజేశారు.

## పోలియో చుక్కలు రక్షణ కవచం

జూలపల్లి, ప్రభాతవార్త:



పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పోలియో చుక్కలు రక్షణ కవచం లాంటివని పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ అన్నారు.ఈ మేరకు ఆదివారం జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం చిన్నారికి పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.గ్రామంలోని ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేసుకోకుండా మిగిలిపోకూడదని స్పష్టం చేశారు.గతంలో చుక్కల మందు వేయించినా,ఈ విడతలో మళ్లీ వేయించడం పిల్లల ఆరోగ్యానికి ఎంతో అవసరమని,తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలను పోలియో బూత్‌లకు తీసుకురావాలన్నారు.గ్రామంలో 100 శాతం పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశామని పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ వివరించారు.మొదటి రోజు కేంద్రాల ద్వారా చుక్కల మందు అందిస్తామని,తర్వాతి రోజుల్లో ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఎవరైనా పిల్లలు మిగిలిపోయారేమో పరిశీలించి వేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెకె యాదవ్,మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి,అంగన్వాడి సూపర్వైజర్ తోట లక్ష్మి, వార్డు సభ్యులు నల్లల లావణ్య, ఏఎన్ఎంలు,అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పీవీ సేవలు చిరస్మరణీయం..

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

మాజీ ప్రధాని పాములపర్తి పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఆదివారం పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాన్నాయక్ దామోదర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశం నుంచి తొలి ప్రధానిగా దేశానికి సేవలందించిన పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన దార్శనిక నాయకుడని కొనియాడారు. 17 భాషల్లో ప్రావీణ్యం కలిగిన బహుభాషా కోవిదుడిగా, నవోదయ విద్యాలయాల రూపకర్తగా, దేశ ఆర్థికాభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయుడిగా ఆయన సేవలను స్మరించుకున్నారు. భారత ఆర్థిక వ్యవస్థ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో సమర్థ నాయకత్వం వహించి దేశానికి కొత్త దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల రాములు, అమీరుశెట్టి రాయలింగం, తిరుపతి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని బసంత్ నగర్ గ్రామ సర్పంచ్ పర్శవేణి శ్రీనివాస్ తల్లిదండ్రులకు సూచించారు. ఆదివారం పాలకుర్తి మండలం బసంత్ నగర్ గ్రామంలో 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బసంత్ నగర్ గ్రామ సర్పంచ్ పర్శవేణి శ్రీనివాస్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడమే ధ్యేయంగా పెట్టుకోవాలని, పోలియో రహిత భారతదేశమే మన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారులు, ఏఎనఎంలు సునీత, ఆశ వర్కర్స్ రజిత, రాజేశ్వరి, సరిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పోలియో చుక్కలు రక్షణ కవచం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పోలియో చుక్కలు రక్షణ కవచం లాంటివని చికురాయి గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లి మండలంలోని చికురాయి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం చిన్నారికి పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామంలోని ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేసుకోకుండా మిగిలిపోకూడదని స్పష్టం చేశారు. గతంలో చుక్కల మందు వేయించినా, ఈ విడతలో మళ్లీ వేయించడం పిల్లల ఆరోగ్యానికి ఎంతో అవసరమని, తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలను పోలియో బూత్‌లకు తీసుకురావాలన్నారు. గ్రామంలో 100 శాతం పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశామని చికురాయి గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీనివాస్ వివరించారు. మొదటి రోజు కేంద్రాల ద్వారా చుక్కల మందు అందిస్తామని, తర్వాతి రోజుల్లో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఎవరైనా పిల్లలు మిగిలిపోయారేమో పరిశీలించి వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్, పంచాయితీ కార్యదర్శి శంకరయ్య, ఏ ఎన్ ఎం సరోజ, స్థానిక వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ చిన్నారికి పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామ సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారి ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలోని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

## పెద్దమ్మ తల్లి దీవెనలు ప్రజలపై ఉండాలి

### కొండగట్టు ఆలయ ఉత్సవ

### కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



పెద్దమ్మ తల్లి దీవెనలు ప్రజలపై ఉండాలి అని కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి కోరారు.ఈ మేరకు ఆదివారంమండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి పట్నాల సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నిధుల నుండి మంజూరు చేసిన హైమాస్ట్ లైట్లను గ్రామ సర్పంచ్ లింగాల ఆనంద్ తో కలిసి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు గడుగు రాజేశం, మండల మల్లేశం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోలపురి శ్రీకాంత్, కుల పెద్దలు మండల తిరుపతి, మండల మునీందర్, నిమ్మనవేని రాయమల్లు, నిమ్మనవేని నర్సయ్య, మండల రమేష్ పాల్గొన్నారు.

## మల్యాల లో మాజీ ప్రధాని పివి జయంతి

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని సోనియా గుడి వద్ద ఆదివారం భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు, ఈ సందర్భంగా పీవీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగర తిరుపతి, కాంగ్రెస్ నాయకులు మ్యాక లక్ష్మణ్, మల్యాల, ముత్యంపేట ఉప సర్పంచ్లు కటకం వినయ్, కందిరి ముత్యం రెడ్డి, దూస వెంకన్న, రమేష్, హరినాథ్, లక్ష్మణ్, సంజీవ్ గౌడ్, సల్మాన్, రవి, అంజిబాబు పాల్గొన్నారు,

## పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం

మల్యాల/ప్రభాత వార్త

పోలియో చుక్కల మందును చిన్నారులకు అందించి పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని మల్యాల మండలం ఓబులాపూర్ సర్పంచ్ గ్యాస్ కుమార్, గొల్లపల్లి సర్పంచ్ గడ్డం నడిపి మల్లేశం అన్నారు, ఆదివారం ఓబులాపూర్, గొల్లపల్లిలో పల్స్ పోలియో పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు, ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ అందించాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి పోలియో రహిత సమాజం నిర్మించాలని అన్నారు, ఓబులాపూర్ ఉప సర్పంచ్ పొన్నం మల్లేశం, ఆశ వర్కర్లు గడ్డం వనిత, బెజ్జంకి లక్ష్మి పాల్గొన్నారు,



## శ్రీ వినాయక రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

రామడుగు, ప్రభాతవార్త



మండలం లోని వెదిర గ్రామ శ్రీ వినాయక రెడ్డి సంక్షేమ సంఘం నూతన పాలకవర్గాన్ని సంఘం సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం భవనంలో నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షులుగా వంగల సంతోష్ రెడ్డి ,గౌరవాధ్యక్షులుగా వంచ రాజిరెడ్డి ,ఉపాధ్యక్షులుగా వంచ రాంగోపాల్ రెడ్డి, రాళ్ల బండి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కోతి శ్రీనివాస్ రెడ్డి సంయుక్త కార్యదర్శిగా ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, రాళ్ల బండి శ్రీనివాస్ రెడ్డి కోశాధికారిగా రాళ్ల బండి చంద్రశేఖర్ రెడ్డి ప్రచార కార్యదర్శిగా వంచ మధు రెడ్డి కార్యవర్గ సభ్యులుగా వంగల రమణారెడ్డి, రాళ్ల బండి తిరుపతిరెడ్డి, కురుకంట్ల లచ్చిరెడ్డి ,మాపురం వెంకటరెడ్డి ,వంచ హనుమంత రెడ్డి, వంచ అంజిరెడ్డి ,వంగల రాంగోపాల్ రెడ్డి లతోపాటు పలువురిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను సంఘం సభ్యులు శాలువాలతో సత్కరించారు. అలాగే కరీంనగర్ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బి రెడ్డి ప్రేమ్ సాగర్ రెడ్డి లతోపాటు పలువురు రెడ్డి సంఘానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగులను సంఘం పెద్దలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జిల్లా తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు వంచ సుదర్శన్ రెడ్డి, రాళ్ల బండి గోపాల్ రెడ్డి, రాళ్ల బండి వెంకటరెడ్డి, వంచ కిష్టారెడ్డి, రాళ్ల బండి శ్రీనివాస్ రెడ్డి, వంగల భూమి రెడ్డి లతోపాటుగా పలువురు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

రామడుగు, ప్రభాతవార్త :



జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగ ఆది వారం రామడుగు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక సర్పంచ్ పోలియో చుక్కలు వేయడం ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల వయసులోపూ ఉన్న ప్రతిఒక్కరికి పోలియో చుక్కలు వేయడం తప్పని సరి అనితెలిపారు.అత్యంత భయంకరమైన పక్షవాతం వంటి వ్యాధి నుండి రక్షి ంచు కోవడానికి ఈ రెండు చుక్కలు అవసరమని తెలిపారు.కార్య క్రమంలో, ఆశ వర్కర్ అంగన్వాడీ టీచర్, నాయకులు పిల్లలు తది తరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం

రామడుగు, ప్రభాతవార్త:

మండలం లోని దేశరాజ్ పల్లి గ్రామానికి చెందిన గజ్జల నర్సింగ్ తీవ్రమైన లివర్, జాండిస్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వారి దయనీయ పరిస్థితి తెలుసుకున్న చొప్పదండి నియోజకవర్గ యువ నాయకులు వొడ్నాల యజ్ఞేష్ వెంటనే స్పందించి, తన వంతు బాధ్యతగా వొడ్నాల ప్రజా సేవా ట్రస్ట్ ద్వారా .5,000 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో రెండవ వార్డ్ సభ్యులు కొత్తూరి చందు, జై భీమ్ యూత్ మాజీ అధ్యక్షులు గజ్జల పృథ్వి ,లింగంపల్లి ప్రేమ్ ,సామల రవి ,గజ్జల శివ ,గజ్జల తరుణ్ ,గజ్జల రాజేష్, తదితరులున్నారు.



## వర్షాలు కురవాలని రైతుల పూజలు

చొప్పదండి,ప్రభాతవార్త:



తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో చొప్పదండి పట్టణంలో ఆదివారం వర్షాలు కురవాలని కోరుతూ ఆదివారం పట్టణంలోని పలు దేవాలయాల్లో తప్పు చప్పుళ్లతో ఊరేగింపు చేస్తూ దేవతల విగ్రహాలనకు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి శివకేశవ రైతు మిత్ర సంఘం అధ్యక్షుడు బొడిగె శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వర్షాలు కురవాలని రైతులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ది రవి, బండారి రాయుడు, అమరగొండ తిరుపతి, రామ్ లక్ష్మణ్, పిట్టల తిరుపతి, బండారి తిరుపతి, పిట్టల నరసయ్య, బండారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

### పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

### చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మున్సిపాలిటీ పరిదిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమన్ని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించడం జరిగింది. ”నిండు జీవితానికి రెండు చుక్కలు” అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని, 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాల్సిందిగా కోరుతు,పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరిద్దాం.పోలియోను పూర్తిగా నిర్మూలిద్దాం. అని చొప్పదండి మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ మాట్లాడారు. చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో 8 సెంటర్లను సందర్శించడం జరిగిందన్నారు. పట్టణంలోని రెండో వార్డు లో కౌన్సిలర్ కొట్టే సునీత అశోక్, 3వ వార్డ్ లో చిల్ల అర్చన శ్రావణకుమార్, 4వ వార్డు లో కనుమల్ల రాజశేఖర్, 5వ వార్డులో వడ్లూరి అనూష శ్యాంసుందర్, 6వ వార్డ్ లో ఓలుగోతుల సురేష్, 7వ వార్డ్ లో కొత్త సుమలత గంగారెడ్డి, 8వ వార్డ్ లో రాజన్నల రాజు, 9వ వార్డు లో గుర్రం రాజేందర్ రెడ్డి, 10వ వార్డ్ లో గుర్రం సుజిత్ రెడ్డి, 11వ వార్డ్ లో పిట్టల వెంకటేష్, 12వ వార్డ్ లో ముద్దం రాజేశ్వరి తిరుపతి, 13వ వార్డ్ లో జిట్ట మంగ కుమార్, 14 వ వార్డ్ లో వైస్ చైర్ పర్సన్ పెరమాండ్ల మానస గంగయ్య లు పోలియో చుక్కలు వేసారు. మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, హెల్త్ సూపర్ వైజర్ వెంకటస్వామి, ఎ ఎన్ ఎం లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు



## వేములవాడ బ్రాహ్మణ సత్రంలో మాజీ ప్రధాని పివి నరసింహారావు జన్మదిన వేడుకలు

వేములవాడ, టౌన్ ప్రభాత వార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శంకరమఠంలో భారత మాజీ ప్రధానమంత్రి, వేములవాడ దేవస్థానం మాజీ ధర్మకర్త పాములపర్తి వెంకట నరసింహారావు జయంతి సందర్భంగా బ్రాహ్మణ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఆయన దేశానికి చేసిన విశిష్ట సేవలను కొనియాడుతూ అలాగే భారత దేశ ఆర్థిక సంస్కరణలకు పునాది వేసిన గొప్ప నాయకుడని అన్నారు.. ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధికి విశిష్ట కృషి చేయడంతో పాటు వేములవాడ దేవస్థానం మాజీ ధర్మకర్తగా సేవలు అందించారని సంఘం సభ్యులు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరి కృషి చేయాలి

-ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి.

ప్రభాతవార్త కోనరావు పేట

ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోనరావుపేట సర్పంచ్ మస్కూరి కాశీరం అన్నారు ఆదివారం కోనరావుపేట గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఆయన హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ సురేష్‌తో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశాన్ని పోలియో రహితంగా నిలబెట్టడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వైద్యశాఖ చేపట్టే ప్రజారోగ్య కార్యక్రమాలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా భవిష్యత్తు తరాలను పోలియో బారిన పడకుండా కాపాడవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ సరిత, ఆశా కార్యకర్తలు,అంగన్వాడీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురియాలని.. కనగర్తిలో గ్రామ దేవతలకు జలాభిషేకాలు

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:

సమృద్ధిగా వర్షాలు కురియాలని పాడి, పంటలు సుభిక్షంగా ఉండాలంటూ రైతులు గ్రామదేవతలకు జలాభిషేకాలు చేశారు. ఆదివారం కోనరావుపేట మండలం హనుమాన్, రాజరాజేశ్వర స్వామి ఆలయాలతో పాటు పోచమ్మ తల్లులకు బిందెలతో నీళ్లు తీసుకెళ్లి, జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. సకాలంలో వర్షాలు కురిసి, పంటలు పండి, అధిక దిగుబడులు రావాలని రైతులు వేడుకున్నారు.

## పోలియో చుక్కలతో పిల్లలకు బంగారు భవిష్యత్తు

హాలియా ప్రభాతవార్త జూన్ 28

పోలియో చుక్కలు వేయి ంచి పిల్లలను పోలియో భారీ నుండిరక్షించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వే యాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు ఆదివారం హాలియా ఆర్టీసీ బస్టాండ్ వద్ద చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీలోఐదు సంవత్సరాల లోపు చిన్న పిల్లలకు తప్పకుండా తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు కార్యక్రమంలో ఆరో వార్డు కౌన్సిలర్ బొంగరాల యేసు రాజు 9వ వార్డ్ కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు ఐదవ వార్డ్ కౌన్సిలర్ సలహాదారు చిట్టిపోలుకరుణ సాగర్ కోఆప్షన్ సభ్యులు ఎండి రషీద్ స్వాతి నాగరాజు పద్మ చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది

## మర్రిపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం..

..రూ.5 వేల విలువైన పరీక్షలు ఉచితంగా.. ప్రజల ఆరోగ్యమే లక్ష్యమన్న సర్పంచ్ లాస్య ప్రణీత్.



.వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఇల్లందుల లాస్య ప్రణీత్, గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో మాతృశ్రీ హాస్పిటల్ (వేములవాడ), అశ్విని హాస్పిటల్ (ఎల్లారెడ్డిపేట), లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ సంయుక్తంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశాయి.శిబిరంలో నిపుణులైన వైద్యులు గ్రామ ప్రజలకు 2డీ ఎకో, ఈసీజీ, బీపీ, షుగర్, కంటి, ఈఎన్‌టీ, మహిళలకు గైనకాలజీ సంబంధిత ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. వైద్యుల సూచనల మేరకు అవసరమైన వారికి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. ఒక్కో వ్యక్తికి సుమారు రూ.5 వేల విలువైన వైద్య పరీక్షలను ఎలాంటి రుసుము లేకుండా అందించడం విశేషం.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇల్లందుల లాస్య ప్రణీత్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని చెప్పారు.వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన మాతృశ్రీ హాస్పిటల్, అశ్విని హాస్పిటల్ వైద్య బృందాలు, లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ప్రతినిధులకు గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో చీకోటి సంతోష్ కుమార్, భూక్య హారిక, ప్రవీణ్ వర్మ, మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, అరిగల వెంకటేష్, మారం రాజేశం, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కటకం శ్రీనివాస్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## తహసీల్దార్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు

రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి మండలానికి నూతన తహశీల్దార్ భవన నిర్మాణానికి రూ. 2 కోట్ల 25 లక్షలు మంజూరు కాగా హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. గత కొన్ని నెలల క్రితం రుద్రంగిలో భూభారతి ప్రారంభోత్సవానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రాగా తహశీల్దార్ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతుందని మంత్రికి ప్రభుత్వ విప్ విన్నవించగా స్పందించిన మంత్రి పక్క భవనానికి నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీని నేడు నెరవేర్చడం అభినందనీయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో పది సంవత్సరాలు ఏమ్మార్వో కార్యాలయం అద్దె భవనంలో కొనసాగిందని గుర్తు చేసారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చందుర్తి మండలం లో 97.16 పల్స్ పోలియో

చందుర్తి / ప్రభాతవార్త

చందుర్తి మండలం లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో 97.16 శాతం జరిగినట్లు చందుర్తి వైద్య వైద్యాధికారి వేణుమాధవ్ తెలిపారు, మండలంలో 33 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు, మిగిలిపోయిన వారికి సోమ, మంగళవారం ఇంటింటికి వెళ్లి పోలియే చుక్కలు వేస్తామని తెలిపారు. చందుర్తి మండల కేంద్రంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ పవిత్ర సందర్శించారు,ఈ కార్యక్రమంలో సిబ్బంది శశికళ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త



## పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



చందుర్తి ప్రభాతవార్త

పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి సర్పంచి పులి సత్తయ్య అన్నారు, మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ పులి సత్తయ్య ఆదివారం ప్రారంభించారు, మండలంలో 33 కేంద్రాలను ఏర్పాటు చేసి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వైద్యాధికారి వేణుమాధవ్ తెలిపారు, మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో బెలూన్లు, రిబ్బన్ కటింగ్ తో పండగ వాతావరణంతో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సర్పంచ్ పులి సత్యం మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలను వేయాలని ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు వినియోగించుకోవాలన్నారు, పోలియో చుక్కల ద్వారా చిన్నారులకు అంగవైకల్యం రాకుండా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 28వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శశికళ, ఆంజనేయులు, ఏఎన్ఎం రమా , ఆశా కార్యకర్తలు గాయత్రి, రేణుక, ఫార్మసిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులు అప్రజాస్వామికం

మిర్యాలగూడ, జూన్ 28 ప్రభాతవార్త



అర్ధరాత్రి అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని టీ ఆర్ ఎస్ వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్ అన్నారు. ఆదివారం సీఎం నల్గొండ పర్యటన అడ్డుకుంటమన్న పిలుపు మేరకు పోలీస్ లు టీ ఆర్ ఎస్ వీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే న్యాయ విచారణ చేపట్టాలని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన ఉద్యోగ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 420 హామీలతో అధికారం లోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రకటించిన ఉద్యోగాల భర్తీ తో పాటు అక్రమ నియామకాలపై మౌనం పాటించడం దురదృష్టకరమని విమర్శించారు. అరెస్ట్ అయిన వారిలో బీ ఆర్ ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

ముత్తారం, ప్రభాతవార్త:

వంద శాతం లక్ష్యంతో పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని మైదంబండ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బియ్యని శివకుమార్ అన్నారు. ఆదివారం ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బియ్యని శివకుమార్ చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.



ఈ సందర్భంగా మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బియ్యని శివకుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి బాలల ఆరోగ్యంపైనే ఆధారపడి ఉందని తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లలు ఉన్న ప్రతి ఒక్క తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఒక్క కూడా ఈ చుక్కల కార్యక్రమానికి దూరం కాకూడదని పేర్కొన్నారు. గ్రామాల్లోని వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు సమన్వయంతో పనిచేసి 100 శాతం పోలియో చుక్కల లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బియ్యని పద్మ రాజబాబు, రేకుట్ల దివ్య రాణి రాజు, బియ్యని సౌందర్య నరేష్, కలవేన నవలోక శంకర్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు లయన్స్ క్లబ్ ప్రత్యేక సేవా పిలుపు

**ప్రతి ఇంటి నుంచి ఒక సే వ ప్రతి గ్రామం నుంచి ఒక ఆదర్శ కార్యక్రమం నిర్వహించాలి - క్లబ్ అధ్యక్షురాలు లయన్. డా. శరణ్య యాదవ్**

రామగిరి ప్రభాతవార్త

లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320బి ఆధ్వర్యంలో లయన్సిస్టిక్ సంవత్సరం 202627 ప్రారంభాన్ని పురస్కరించుకుని జిల్లాలోని 86 లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో జూలై 1న ఒకే రోజు 1000కు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రపంచ చరిత్ర సృష్టించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మహత్తర సేవా యజ్ఞంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ప్రజల కోసం ప్రత్యేక సేవా పోటీలను నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షురాలు లయన్. డా. శరణ్య మారుతి యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీల్లో లయన్స్ సభ్యులు మాత్రమే కాకుండా గ్రామంలోని ప్రతి పౌరుడు, యువకుడు, మహిళ, విద్యార్థి, రైతు, ఉద్యోగి, వ్యాపారవేత్త మరియు సామాజిక సేవ చేయాలనే ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చని ఆమె పేర్కొన్నారు.పాల్గొనే వారు మొక్కల నాటకం, ఆకలితో ఉన్న వారికి భోజనం అందించడం, పక్షులకు నీటి పాత్రల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రత, వృద్ధులకు సహాయం, పేద విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ, ప్లాస్టిక్ రహిత గ్రామ కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి వాటి ఫోటోలు, వివరాలను వాట్సాప్ నంబర్ 9014255745 కు పంపాలని కోరారు.అత్యుత్తమ సేవా కార్యక్రమాలు



నిర్వహించిన వ్యక్తులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు మరియు గ్రామాలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బహుమతులు, ప్రశంసాపత్రాలు మరియు ఘన సన్మానం చేయనున్నట్లు తెలిపారు. మీరు నాటిన ఒక మొక్క రేపటి తరానికి నీడ ఇస్తుంది.మీరు చేసిన ఒక చిన్న మంచి పని సమాజంలో పెద్ద మార్పుకు నాంది కావచ్చు.సేవ చేయడానికి డబ్బు అవసరం లేదు.మంచి మనసు ఉంటే చాలు అని పిలుపునిచ్చారు.అలాగే, ప్రతి ఇంటి నుంచి ఒక సేవ - ప్రతి గ్రామం నుంచి ఒక ఆదర్శం అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కనీసం ఒక మంచి పని చేసి ఈ సేవా యజ్ఞంలో భాగస్వాములు కావాలని కోరారు.

# అక్రమాలకు అడ్డాగా మారిన తహసిల్దార్ కార్యాలయం

**అక్రమ పట్టా వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంత? సమగ్ర విచారణ చేస్తే మరి కొంతమంది దోషులు తేలుతారు**

మంథని ప్రభాతవార్త:

మంథని తహసిల్దార్ కార్యాలయంలో రోజు రోజుకు అవినీతి, అక్రమాల వ్యవహారాలు బయట పడుతుండడంతో ఈ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారింది. ఇటీవల కాలంలో సాదా బైనామా వ్యవహారాల్లో అనేక అక్రమాలు జరుగుతున్నాయని పలు ఫిర్యాదులు వచ్చిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగానే బ్రతికున్న వ్యక్తిని రికార్డుల్లో చంపేసి అతని భూమిని మరొకరికి పట్టా చేసి లక్షలాది రూపాయలు దండుకున్న రెవెన్యూ అధికారుల పైన జిల్లా అధికారులు వేటు వేసిన విషయం మంథని ప్రాంతంలో సంచలనం సృష్టించింది. మంథని రెవెన్యూ కార్యాలయంలోని ఆర్ఐ అనిల్ రెడ్డి జీపీఓ అయోధ్యల ను జిల్లా కలెక్టర్ తప్పుడు డాక్యుమెంట్లతో అక్రమ పట్టా చేశారని బాధితుని ఫిర్యాదు మేరకు సస్పెండ్ చేశారు. భూమి రికార్డుల్లో ఖానాపూర్ గ్రామానికి చెందిన పట్టాదారు నారమళ్ళ సమ్మయ్య పేరున్న భూమిని, ఆయన జీవించి ఉండగానే ఆయన మరణించినట్లుగా రికార్డులు సృష్టించి భార్య నారమళ్ళ కనుకమ్మ పేరుపై విరాసత్ నమోదు చేశారు. అనంతరం ఆ భూమిని బిర్కా సౌందర్యకు విక్రయించారు. ఈ విషయం తెలుసుకున్న పట్టాదారు నారమళ్ళ సమ్మయ్య తాను బతికుండగానే చనిపోయినట్టుగా రికార్డులు సృష్టించి తన పట్టా భూమిని మరొకరికి విక్రయించారని ఆయన జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. బాధితుని ఫిర్యాదు ఆధారంగా విచారణ ప్రారంభించిన ఉన్నతాధికారులు సంబంధిత రికార్డులను పరిశీలించగా ప్రాథమికంగా అక్రమాలు జరిగినట్లు గుర్తించిన నేపథ్యంలో ఆర్ఐ అనిల్ రెడ్డి, జీపీవో అయోధ్యపై సస్పెన్షన్ వేటు వేశారు. ఈ వ్యవహారంలో కేవలం ఇద్దరు ఉద్యోగులను మాత్రమే బాధ్యులుగా చూడకుండా, ఈ భూ లావాదేవీలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాత్ర ఉన్న ప్రతి అధికారిని, ఉద్యోగిని గుర్తించి పూర్తి స్థాయి విచారణ జరిపి, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నాడు. తాసిల్దార్ కార్యాలయానికి చిన్న పనికి వెళ్లిన రోజుల తరబడి తిప్పించుకునే అధికారులు ఇంత పెద్ద అవినీతి గుట్టుచప్పుడు కాకుండా రికార్డులు మార్చి జీవించి ఉన్న వ్యక్తిని మరణించినట్లుగా సృష్టించి విలువ గల భూమిని మరొకరికి పట్టా చేసిన వ్యవహారంలో కేవలం ఆర్ ఐ,జిపిఓ లు మాత్రమే ఉండరని దీని వెనుక పెద్ద స్థాయి అధికారులు సైతం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యవహారంలో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో విచారణ చేపడితే అనేక విషయాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి. దీనితోపాటు మరికొన్ని సంఘటనలు కూడా తాహసిల్దార్ కార్యాలయంలో జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి వీటన్నిటి పైన జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వారందరి పైన చర్యలు తీసుకొని ప్రజలకు అందు బాటులోకి రెవెన్యూ కార్యాలయాన్ని తీసుకురావాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# పోలియో చుక్కలే వజ్రాయుధం

ముత్తారం, ప్రభాతవార్త:

చిన్నారుల ఆరోగ్య రక్షణకు పోలియో చుక్కలే వజ్రాయుధం అని ముత్తారం మండల వైద్యాధికారి అమరేందర్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలో ఏర్పాటు చేసిన 14 పోలియో బూత్ కేంద్రాలను సందర్శించారు. మచ్చుపేట పోలింగ్ బూత్ కేంద్రంలో పల్లె దవాఖాన ఇంచార్జ్ బొల్లం దీప్తితో కలిసి చిన్నారికి పోలియో చుక్కలు వేయడంతో పాటు వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. చిన్నారుల బెనిఫిసియ లిస్ట్ వెరిఫై చేయడంతో పాటు ఏ ఒక్క పిల్లాడు కూడా తప్పిపోకూడదని, 100 శాతం పిల్లలకు పోలియో చుక్కలు పడాలని ఆదేశించారు. . మండలంలో ఉన్న 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు 1136 మందికి 1124 మంది పిల్లలకు ఈరోజు పోలియో చుక్కలు వేశారు. మిగతా వారికి నేడు ఇంటింటికి తిరుగుతూ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారానే పోలియో రహిత సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లలితారెడ్డి, గ్రేసీ మని, రమాదేవి, ఎం శ్రీనివాస్, పి శ్రీనివాస్, రవళి, ఝాన్సీ, ్ట రవీందర్, లావణ్య, ఏఎనఎంలు స్రవంతి, సునీత, కళావతి, పుష్పలత, దుర్గమ్మ, శృతి, అంగన్‌వాడీ సిబ్బంది, పాల్గొన్నారు.

# మంథని వార్త



**నిండు జీవితానికి రెండు చుక్కలు పల్స్ పోలియో**



మంథని ప్రభాతవార్త:

చిన్నారులు నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో అవసరం అని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 05 సంవత్సరాల వయసుగల చిన్నారులు అందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమ చిన్నారులకు పోలియో చుక్కలను వేయించి వారి భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా మార్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఓడ్నాల ప్రవల్లిక, కేశెట్టి స్వాతి, కేశెట్టి అశోక్ తో పాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జా చేసే ప్రయత్నం ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మంథని ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రెవెన్యూ శివారులోనీ 617 సర్వే నెంబర్ లోనీ ఉన్నటువంటి ఎర్ర మట్టినీ గత కొంత కాలంగా అక్రమంగా తోడుకుంటూన్నారనీ తీర్థాల కొమురెల్లి ఆదివారం ప్రకటన లో పేర్కొన్నారు. ఆ మట్టిని 617 సర్వే నంబర్ లో గల ప్రభుత్వ భూమిలో డంపింగ్ చేస్తూ గుట్టను చదును చేస్తూ ప్రభుత్వ భూముని ఆక్రమించు కునేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆయన వాపోయారు. గుట్టను అక్రమంగా తోడుతున్నారనీ తెలిపారు. ఖాళీ అయిన గుట్టను భూకబ్జా దారులు భూమి ని కబ్జా చేసే ప్రయత్నాలు చేస్తున్నారనీ తెలిపారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రభుత్వానికి చెల్లించాల్సి న రాయల్టీలను చెల్లించకుండా ప్రకృతిని ధ్వంసం చేస్తూ ప్రజాధనాన్ని, ప్రకృతి సంపదను లూటీ చేస్తున్నారనీ అన్నారు. భూ కబ్జాదారులు ట్రాక్టర్ల లో నింపిన మట్టి ట్రిప్పు లను సైతం అమ్ముకుంటూ వేలాది రూపాయలు గడిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ, మైనింగ్, పోలీస్, జిల్లా పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను, పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడాలని కోరారు. గ్రామ పంచాయితి పరిధిలోని మానేరు నుండి అక్రమంగా ఇసుకను సైతం ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ప్రకృతి సంపద దోపిడీ చేస్తూ ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్నారు ఈ సందర్భంగా తెలిపారు.

## సమ్మేళనానికి తరలివెళ్లిన ఉద్యమకారులు

మంథని రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో 28న హైదరాబాద్ లోని ఇందిరపార్క్ వద్ద నిర్వహిస్తున్న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం సభలో పాల్గొనడానికి మంథని నుండి ఉద్యమకారులు తరలివెళ్లారు. ఆ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్.కావటి సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం నియమించిన కేకే కమిటీ తక్షణమే స్పందించి కాలయాపన లేకుండా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, గుర్తింపు, గౌరవం మరియు సరైన భృతి కల్పించాలనే డిమాండ్ తో ఈ సభను నిర్వహిస్తున్నామని ఉద్యమకారుల సమస్యలపై సానుకూలంగా స్పందించి, ఉద్యమకారులను ఆదుకునే విషయంలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలని కోరారు.ఈ సమావేశంలో ఈ ఆత్మీయ సమ్మేళనం సభకు తరలివెళ్లిన ఉద్యమకారులు తోకల మల్లేష్, మిరాల రాంరెడ్డి, సాదుల శ్రీను, కాసిపేట మల్లేష్, ముజీబ్, మధుకర్ రెడ్డి, కోరవేన కుమార్,అరెల్లి సురేందర్,ముత్తినేని నరేష్, తిరుపతి,రవి, నాగరాజు,శ్రీనివాస్ లు తరలివెళ్లారు.

## పల్స్ పోలియో మొదటి రోజు 97.11శాతం నమోదు.

ధర్మపురి,ప్రభాతవార్త.



ధర్మపురి మండలం నేరెళ్ల ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ధర్మపురి, బుగ్గారం మండలాల్లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో 97.11 నమోదయింది. ధర్మపురి మున్సిపాలిటీ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ తో కలిసి ప్రారంభించారు. 7321 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యాన్ని పెట్టుకోగా,మొదటిరోజు 40 కేంద్రాలను ఏర్పాటు చేసి, 7110 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయగ,.97.11 శాతం నమోదు అయింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఐదేళ్ల లోపు చిన్నపిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శివకుమారి, సూపర్వైజర్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

ధర్మపురి,ప్రభాతవార్త.



భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ అన్నారు అన్నారు. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దినేష్ తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, అంబేద్కర్ సంఘం నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.అంబేద్కర్ సంఘం మండల శాఖ అధ్యక్షులు అరికిళ్ల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఒజ్జల లక్ష్మణ్, దళిత సంఘాల నాయకులు పారిపెల్లి రాజమల్లయ్య,ములుగురి రాజన్న, కాంతన్న, శంకర్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో యువ సాంఘిఖ్

చౌటుప్పల్, జూన్ 28 ప్రభాత వార్త.

స్వయంసేవక్ సంఘ్ చౌటుప్పల ఖండ ఆధ్వర్యంలో"యువ సాంఘిఖ్"కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యవక్త గా నల్లగొండ విభాగ్ సహా ప్రచారక్ మెంత మధుజీ విచ్చేసి ప్రసంగించారు. భారతదేశ పునర్ వైభవ స్థితికి తీసుకొని రావడానికి యువకులే కీలకమని అన్నారు. యువతను దేశభక్తులుగా తీర్చిదడమే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ముఖ్య లక్ష్యం అని అన్నారు. కార్యక్రమానికి చౌటుప్పల ఖండ కార్యవాహ బడుగు శ్రీరాములు సారథ్యం వహించారు. కార్యక్రమంలో చౌటుప్పల, సంస్థాన్ నారాయణపూర్ మండల యువకులు పాల్గొన్నారు. ఉత్సవంలో ఏలే సుభాష్ చంద్రబోస్, మాతంగి రేణు కుమార్, మోదుగ కమలాకర్ రెడ్డి, కర్నాటి శ్రీనివాసులు, చిట్యాల నరేష్, పోలోజు శ్రీనివాస్ చారి, డాక్టర్ వేముల నరసింహ, కర్నాటి శ్యాంప్రసాద్, ఐలేటి మహిపాల్ రెడ్డి, బోయ ధర్మసాయి, బి సాయి కిరణ్, బాతరాజు ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు

## నేరాల నియంత్రణకు అప్రమత్తంగా ఉండాలి

సీఐ మదాసు రాజ్‌కుమార్

పెగడపల్లి, ప్రభాతవార్త:



నేరాల నియంత్రణనకు అప్రమత్తంగా ఉండాలని మల్యాల సిఐ రాజకుమార్ సూచించారు. పెగడపల్లి పోలీస్ స్టేషన్ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, విధి నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమై నేరాల నియంత్రణకు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వాటి నివారణకు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించి శాంతి భద్రతలను పరిరక్షించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే 100 డయల్ అత్యవసర కాల్స్‌కు వెంటనే స్పందించి, బాధితులకు సత్వర సేవలు అందించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఎస్సై కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

వేములపల్లి, జూన్ 28 ప్రభాత వార్త

జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా, వేములపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఒక చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడడం సమాజం మొత్తానికి ఉన్న బాధ్యత అని అన్నారు... చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు...పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించడంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు... ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలి కాంత రెడ్డి, మాజీ ఎంపిపి పుట్టల సునీత కృపయ్య, సర్పంచ్ పుట్టల సందీప్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావు యల్లారెడ్డి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులున్నారు.

## పోలియో నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి.

పిఎచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణ

మాడుగులపల్లి , జూన్ 28 ప్రభాత వార్త

జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా, మాడుగులపల్లి మండలంలోని, పాముల పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో, సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, 0 నుంచి 5 సంవత్సరాల లోపు,వయస్సు గల చిన్నారులకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ ప్రశాంత్ బాబు లతో పోలియో చుక్కలను వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా, పిఎచ్సీ మెడికల్ ఆఫీసర్ సత్యనారాయణ మాట్లాతూ, మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని 15 బూత్ ల పరిధిలో, 1203 కు గాను, 1161 పూర్తి చేసినట్లు మిగతా చిన్నారులకు 29,30 తారీకులలో ఇంటింటికి తిరిగి, పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏ ఎన్ఎం ఇందిరా, సూపరవైజర్ గురు స్వామి, వెంకన్న, ఫయాజుద్దీన్, హెల్త్ అసిస్టెంట్ లు, వెంకట్ రెడ్డి, నర్సింహా, ఆశాలు, మంద్రా ఘనిత, చింతల చేరి సునీత, తదితరులున్నారు.

# ధర్మపురి వార్త

## కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.కెఆర్.నాగరాజు

కాజిపేట్ మండల్ జూన్28(ప్రభాతవార్త

)తెలంగాణలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పార్టీ శ్రేణులు సీరియస్‌గా తీసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి,కేఆర్. నాగరాజు పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఆదివారం మడికొండలోని శ్రీ సత్యసాయి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఖిసర్‌ఖి ప్రక్రియపై ఏజెంట్లకు ప్రత్యేక,శిక్షణ.శిబిరంలో,మాట్లాడుతూ.ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు పునాది వంటిదని, ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకుని ఆ హక్కును పరిరక్షించుకోవాలని అన్నారు.సర్‌ఖి ప్రక్రియ గురించి పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితా ప్రక్షాళన కోసం ఎన్యూమరేషన్ ప్రక్రియ భాగంగా బీఎల్‌వోలు ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను సేకరించాలన్నారు. గ్రామంలోని బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు)అప్రమత్తంగా వ్యవహరించాలని,ఆదేశించారు.ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారమ్‌లను అందజేయడంతో పాటు వాటిని సక్రమంగా నింపడంలో సహకరించాలని,కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణలు, చిరునామా మార్పులు, అవసరమైన సహాయం అందించాలని కోరారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, నిరక్షరాస్యులు స్వయంగా ఫారమ్‌లు నింపలేని వారికి ప్రత్యేక సహకారం అందించి ఎవరూ ఈ ప్రక్రియకు దూరం కాకుండా చూడాలని సూచించారు.అలాగే బూత్ లెవల్ ఏజెంట్లు బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఓటరు జాబితాలోని లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన వ్యక్తి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎంతో ముఖ్యమని అన్నారు.ఓటర్లకు ఎలాంటి సందేహాలు, సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుబాటులో ఉండాలని, ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని త నవివరాలను,ధృవీకరించుకోవాలని పిలుపునిచ్చారు.చనిపోయిన వారి పేర్లను, ఒకే వ్యక్తికి వేర్వేరు చోట్ల ఉన్న డబుల్ ఓట్లను గుర్తించి, వాటిని నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితా నుంచి తొలగించేలా చొరవ చూపాలని సూచించారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా చేపట్టడంలో బీఎల్‌ఏల పాత్ర కీలకం అన్నారు.అనంతరం ఓటర్ల జాబితా ప్రత్యేక యాప్ ను ఆవిష్కరించారు. ఈ యాప్ యొక్క పని తీరును నాయకులను వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రు పాషా,వరంగల్ డీసీసీ ప్రెసిడెంట్ ఆయుబ్,హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగా లవెంకట్రామిరెడ్డి,టెస్కాబ్ చైర్మెన్ మార్నేని రవీందర్ రావు,పార్లమెంట్ ఖిసర్‌ఖిఇంచార్జీ దుద్దిళ్ల శ్రీనివాస్,రాష్ట్ర జనరల్ సెక్రటరీ,రవళి రెడ్డి,హన్మకొండ జిల్లా యూత్ అధ్యక్షుడు,దిలీప్ రాజ్, కర్ర.హరీష్ రెడ్డి నియోజకవర్గ,జిల్లా,మండల, డివిజన్,గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30 న కళాశాలల బంద్ విజయవంతం చేయాలి

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

మిర్యాలగూడ, జూన్ 28 ప్రభాతవార్త

పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ల విడుదల కోరుతూ ఈ నెల 30న చేపట్టిన కళాశాలల బంద్ విజయవంతం చేయాలని చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కళాశాల బంద్ కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. మూడేళ్లుగా ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్ షిప్ లు చెల్లించక పోవడంతో, చదువు పూర్తయినప్పటికీ యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వక ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# కుంభకోణంలో కాంగ్రెసొల్లే దోషులు

### వడ్ల కుంభ కోణంలో వీడియోలు

### వైరల్ తప్పును కప్పిపుచ్చుకోవడానికే ఆరోపణలు

### ధర్మారంలో బీఆర్ఎస్ నాయకుల ప్రెస్ మీట్

*కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:*

వడ్ల కుంభకోణంలో కాంగ్రెసొళ్ళు అసలు దోషులని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆరోపించారు. ఆదివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వడ్ల దొంగతనంలో కాంగ్రెస్ నాయకులు ముందుండి నడిపించారని ఆరోపించారు. సామాజిక మాధ్యమాల్లో వీడియోలు వైరల్ కాగానే తాము ఎలాంటి తప్పులు చేయలేదని భుజాలు తడుముకుంటున్నారని పేర్కొన్నారు. మల్కపేట గ్రామ సర్పంచ్ బోయిని దేవరాజు తను చేసిన తప్పును కప్పిపుచ్చుకోనే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తాను తప్పు చేయనప్పుడు అపారెల్ పార్క్

!!లో రాత్రి పూట తీసిన వీడియో తానే ఎందుకు బహిర్గతం చేయలేదని మండిపడ్డారు. చేసినతప్పును కప్పి పుచ్చుకోవడానికి అదే గ్రామానికి చెందిన వ్యాన్ డ్రైవర్ బుట్టం ప్రభాకర్‌పై నేరం నెట్టాడన్నారు. రాజకీయలను స్వార్థంగా వాడుకోని తప్పుచేయని బుట్టం ప్రభాకర్ డీసీఎం వ్యాన్‌ను సీజ్‌చేయించారని మండిపడ్డారు. అనంతరం దొంగతనం కేసులో తన వ్యాన్‌ను సీజ్ చేసిన బుట్టం ప్రభాకర్ మాట్లాడుతూ వడ్ల కుంభ కోణంలో తనకు ఎలాంటి సంబంధం లేదని వాపోయారు. తాను సెంటర్లలో వడ్లు తరలించడానికి వ్యాన్ కొనుగోలు చేసి ఉపాధి పోందుతున్నానని తెలిపారు. అందులో భాగంగానే మల్కపేట కొనుగోలు కేంద్రం నుండి 479 ధాన్యం బస్తాలను వ్యాన్‌లో లోడ్ చేసుకోగా సెంటర్ నిర్వహకులు నిమ్మపల్లి గోదాంలో దించాలని చెప్పారు. కానీ అక్కడి నుండి దారి మళ్లించడానికి సిరిసిల్ల అపారెల్ పార్క్!కు తరలించి ఆన్‌లోడ్ చేయాలని సూచించారని చెప్పారు. వెంటనే వ్యాన్‌ను సిరిసిల్ల అపారెల్ పార్క్ గోదాంలో అన్‌లోడ్ చేసేందుకు వెళ్లగా మల్కపేట సర్పంచ్ దేవరాజు దగ్గర ఉండి 89 బస్తాలను మరో లారీలోకి దింపించారన్నారు. అక్కడి అధికారులు, దేవరాజు కుమ్మక్కై వడ్లను ఇతర లారీలో ఆన్‌లోడ్ చేయించారన్నారు. ఇదంతా జరిగిన తీరు వీడియో బయటకు రాగా తన తప్పును కప్పి పుచ్చుకోవడానికి అబ్ధదాలు మాట్లాడుతున్నారని వాపోయారు. ఎలాంటి తప్పు చేయకుండానే తన వ్యాన్‌ను పోలీసులు సీజ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన క్షేత్రస్థాయిలో రైతుల నుండి వివరాలు సేకరించి తగిన న్యాయం చేయాలని ప్రభాకర్ కోరారు. అనంతరం కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ నంకినేని రామ్మోహన్‌రావు మాట్లాడుతూ వడ్ల కుంభ కోణంలో మాట్లాడిన వారిపై అనవసరపు కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్న తాము ఎలాంటి తప్పు చేయాలేదని చేస్తే ఎలాంటి శిక్ష అనుభవించడానికైన సిద్ధమేనన్నారు. మల్కపేట సర్పంచ్ దేవరాజు అనే వ్యక్తి చల్మెడ గూర్చి మాట్లాడే స్థాయి కాదన్నారు. తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి అబ్ధదాలు చెప్పడం సరికాదన్నారు. ఇప్పటికే ప్రజలకు ఎవ్వరు ఎంటానే విషయం పూర్తిగా తెలిసిపోయిందన్నారు. బీసీ ఎమ్మెల్యే అయిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తప్పుడు పనిచేస్తున్న వారిని దగ్గర పెట్టుకుని వారికి ఒత్తాసు పలకండ సమంజసం కాదన్నారు. తప్పు చేసిన వారు ఎవ్వరైనా చట్టం విధేంచే శిక్ష అనుభవించ తప్పదని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు చేసిన తప్పులు తామే బయటకు తీసుకువస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వడ్ల కుంభ కోణంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేయడంతో పాటు వారి ఖాతాల్లోకి వడ్ల పైసలు పడే విధంగా కృషి చేయాలని కోరారు. సింగిల్ విండో వైఎస్ చైర్మన్ భూంరెడ్డి, బీఆరెస్ నేతలు మాజీ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, రత్నాకర్‌రెడ్డి, మహేష్‌యాదవ్, ఉపసర్పంచ్‌లు బిట్ల బాబు, తిక్కల నవీన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## అక్రమ ఇసుక దందాకు తెరలేపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

## మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని ఇసుక క్వారీని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూడికతీత పేరుతో



అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతోందని ఆరోపించారు. భారీ దంపులు ఏర్పాటు చేసి రాత్రివేళల్లో లారీల ద్వారా ఇసుకను తరలిస్తున్నారని విమర్శించారు. సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయకపోవడంతో అక్రమాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక తవ్వకాల వల్ల భూగర్భ జలాలు తగ్గి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అక్రమ ఇసుక దందాను వెంటనే నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జీ వి. రామకృష్ణరావు, రావుల రమేష్ టీఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు దక్కంచుకున్న చిన్నారి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ మంకమ్మతోటకు చెందిన అయిదేళ్లిన్నారి ఇండియా బుక్ ఆఫ్ రికార్డు2026లో పేరు నమోదు చేసుకుందనీ ఒక ప్రకటనలో ఆదివారం వారి కుటుంబసభ్యులు పేర్కొన్నారు. రాజేంద్రప్రసాద్, ప్రత్యూషల కుమార్తె బొబ్బిలి నిధిశ్రీ, ఓప్రైవేటు పాఠశాలలో ఒకటో తరగతి చదువుతుంది.నిధిశ్రీ నాలుగేళ్ల వయసులోనే తైక్వాండో సాధన ప్రారంభించింది. శిక్షణ మొదలైన కొన్ని నెలల్లోనే తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్ లో పతకం సాధించి సత్తా చాటింది. చిన్న వయస్సులో అద్భుతాలు సృష్టిస్తున్న చిన్నారి భవిష్యత్తులో.. దేశానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నానీ ఎమ్మెల్యే గంగుల ఆకాంక్షి ంచారు.

## ఘనంగా పివి నరసింహారావు 105వ జయంతి వేడుకలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

మాజీ ప్రధాని, భారతరత్న పి.వి. నరసింహారావు 105వ జయంతి వేడుకలు ఆదివారం హుజురాబాద్ పట్టణంలో అత్యంత ఘనంగా జరిగాయి. పట్టణంలోని బోర్నపల్లి రోడ్‌లో గల పీవీ మార్గంలో పీవీ సేవా సమితి, అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ... దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్న తరుణంలో పీవీ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు, ఆర్థిక సంస్కరణలు దేశాన్ని ప్రగతి పథంలో నడిపించాయని కొనియాడారు. దక్షిణ భారతదేశం నుండి ఎన్నికైన తొలి తెలుగు ప్రధానిగా ఆయన చరిత్ర సృష్టించారని, తెలంగాణ ప్రాంత వాసిగా ఆయన మనకందరికీ గర్వకారణమని, నేటి తరం ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, కౌన్సిలర్లు సైతం పాల్గొని పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. పీవీ దేశానికి చేసిన అసమాన సేవలను, ఆయన మేధస్సును ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రజలకు, అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీవీ సేవా సమితి అధ్యక్షుడు తూము వెంకట్ రెడ్డి, అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి. మనోజ్, డాక్టర్ తొగరు విద్యాసాగర్, చందుపట్ల జనార్దన్, కౌన్సిలర్లు సమ్మయ్య, మొగిలి, కోఆప్షన్ సభ్యురాలు ఆలేటి సుశీల, నాయకులు మేకల తిరుపతి, కొల్లూరు కిరణ్, గంట కిరణ్ రెడ్డి, సందేల వెంకన్న, రావుల భాస్కర్ రెడ్డి, మంచికట్ల మురళి, విష్ణుదాస్ గోపాల్ రావు, సంపత్ రావు, కాసార్ల శ్రీహరి, మురికి గౌరీ శంకర్, ముక్కెర కనకయ్య, కల్లెపు రాఘవ రావు, ఇందుర్తి నరేష్, కరాటే రమేష్, సందమల్ల బాబు, రాజు, రాధ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నిండు జీవితానికి రెండు చుక్కలు

### పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, తన కుమార్తె శ్రీనిక రెడ్డితో కలిసి పాల్గొని, చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా చేపట్టిన ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రెండు చుక్కల మందు.. మీ పిల్లల జీవితానికి శ్రీరామరక్ష అనే నినాదాన్ని ప్రతి కుటుంబం గుర్తుంచుకోవాలని, ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తల్లిదండ్రులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. తద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యే ఏరియా ఆసుపత్రి సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, ఆసుపత్రి నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అక్కడి వైద్యులకు, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో పాటు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్ గందె శ్రీనివాస్, బండ నరేష్, మాజీ కౌన్సిలర్ ముత్యం రాజు, ఇమ్రాన్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-- ఎల్లమ్మ తల్లి వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు...**

హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగిన ఎల్లమ్మ తల్లి వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఆయన సతీమణి శాలిని రెడ్డి, కుమార్తె శాన్విక రెడ్డి పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు గ్రామస్తులు, ఆలయ కమిటీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసం తోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, గౌడ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చుక్కల మందుకు చక్కని స్పందన.

### .మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు

*మానకొండూర్, ప్రభాతవార్త:*

మండలంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి చక్కని స్పందన లభించిందని మానకొండూరు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, వెల్ది గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు అన్నారు. ఆదివారం పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు 05 సంవత్సరాల పిల్లలకు మానకొండూర్, వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం 97.05 శాతం విజయవంతమైందన్నారు. మండలంలోని వెల్ది గ్రామంలో సర్పంచ్, మండల సర్పంచుల అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, మద్దికుంట గ్రామంలో సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు బుర్ర శ్రీధర్ గౌడ్, కెల్లెడులో గ్రామ సర్పంచ్ రజిత విజయ్, పచ్చునూర్ లో సర్పంచ్ పార్నంది కిషన్, అన్నారంలో సర్పంచ్ స్వరూప కిషన్, లక్ష్మీ ్మపూర్ లో సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచ్ లు ముఖ్యఅతిథిగా పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 05 పిల్లలకు చుక్కల మందు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కిషన్ రావు మాట్లాడుతూ 05 సంవత్సరాల ప్రతి పిల్లలకు పోలియో చుక్కలు వేయిస్తే, ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లు రుద్రవరం సాయికుమార్, అనిల్ కుమార్, రాపాక ప్రవీణ్, శ్రీధర్, డాక్టర్ సల్మాన్, డాక్టర్ సాయి ప్రసాద్, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు



## చిన్నారుల ఆరోగ్యమే మన బాధ్యత

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలంలో అన్ని గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమాలలో వైద్య అధికారులతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్ లు పాల్గొని 0నుండి 5 సంవత్సరాల చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు ఓదెల మండల కేంద్రంలో ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్ పాల్గొని చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు అనంతరం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పోలియో రహిత తెలంగాణ లక్ష్యమని అదేవిధంగా చిన్నపిల్లల ఆరోగ్యమే మన అందరి బాధ్యత అని వారన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్స్ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు

## నేత్రదాత బిక్షపతి సంస్మరణ సభ.

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత ఐలు బిక్షపతి సంస్మరణ సభను వారి స్వగృహంలో నిర్వహించారు వారి కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు కుటుంబ సభ్యులు భార్య సరోజన కూతుర్లు అల్లుండ్లు తాళ్లపల్లి శ్రావణి రాకేష్, గట్టు శ్వేత మహేష్. అయిలు సంధ్య లకు సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మేరుగు సారంగం క్యాతం మల్లేశం ఐలు సంతోష్ ముంజాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓదెలలో పల్స్ పోలియో

ఓదెల,ప్రభవతవార్త:

ఓదెల మండలం కేంద్రంలో 0నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ప్రారంభించారు అనంతరం సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని నిండు జీవితానికి రెండు చుక్కలు అని అన్నారు.ఓదెల లోని సబ్ పీహెచ్ సీ సెంటర్, మల్లికార్జున నగర్ తో పాటు రైల్వే స్టేషన్ పరిసరాలలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ వార్డ్ సభ్యులు ముద్దసాని కిరణ్ ఏఎన్ఎం కృష్ణవేణి ఆశా వర్కర్ అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో కాలిబూడిదైన హోటల్ సామాగ్రి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ మెస్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్థానిక చీకురాయి ఎక్స్ రోడ్ వద్ద గల ఈ హోటల్‌లో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఎవరూ లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యింది. దీంతో మంటలు వ్యాపించాయని యజమాని అయిత పరమేశ్వర్ తెలిపారు. అగ్నిప్రమాదం సంభవించడంతో చుట్టుపక్కల గమనించి వెంటనే స్థానిక ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారని తెలిపారు. దీంతో హుటాహుటిన ఎస్ ఎఫ్ ఓ కె.రాజేందర్, ఎల్ ఎఫ్ ఇ.మహేందర్, డి ఓ పి బి.ఆశిష్, ఎఫ్ ఎంలు బి.దయాకర్, డి.సాయి విజ్ఞేష్ అక్కడికి చేరుకొని మంటలను పూర్తిగా అరికట్టారని తెలిపారు. గత 10 సంవత్సరాల నుండి తాను ఇక్కడ మెస్ నిర్వహిస్తున్నానని, ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో హోటల్ లోపల ఉన్న సామాగ్రి, ఫర్నిచర్, రైస్ పూర్తిగా కాలిబూడిదయ్యాయని యజమాని పరమేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం వల్ల తనకు సుమారు 4 నుంచి 5 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన జీవనోపాధిని కోల్పోయానని, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు, కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పందించి ప్రభుత్వం తరుపున తనను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

## డిగ్రీ తొలి ఏడాది ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

గోదావరిఖని, ప్రభాతవార్త:

202627 విద్యా సంవత్సరానికి గాను గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ( అంబేద్కర్ స్టడీ సెంటర్ కోడ్-055)లో బీఏ, బీకాం, బీఎస్సీ తొలి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ వై. నుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జైకిషన్ ఓయూ సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా , ఓపెన్ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు నేరుగా ప్రవేశాలు పొందవచ్చని పేర్కొన్నారు. అడ్మిషన్ ఫీజు చెల్లించేందుకు చివరి తేదీ ఆగస్టు 7గా నిర్ణయించినట్లు తెలిపారు. ఫీజును టీఎస్ ఆన్‌లైన్ లేదా మీసేవ కేంద్రాల ద్వారా చెల్లించవచ్చన్నారు.ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 7382929655 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాప న

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో ఆదివారం రోజున పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాత మేకల రమాదేవి రాజమౌళి లను సర్పంచ్, గ్రామ పాలకవర్గం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూర ప్రభుదాస్,ఉప సర్పంచ్ ఆవుల శ్రీనివాస్,తమ్మునవేని భూమయ్య,బండారి శ్రీకాంత్, విసారపు రాజు,చీకట్ల కుమార్, సంపత్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల అభ్యున్నతే లక్ష్యం



గోదావరిఖని, ప్రభాత వార్త:

మాదిగ సమాజం సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ రంగాల్లో మరింత పురోగతి సాధించేలా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని మాదిగ మహాశక్తి నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఎస్టీపీసీలో నిర్వహించిన మాదిగ మహాశక్తి ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు.సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు యువత విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. హక్కుల సాధనతో పాటు సమాజ పురోగతికి అందరూ బాధ్యతగా పనిచేయాలని అన్నారు.ఈ సందర్భంగా సామాజిక సేవలో విశేషంగా కృషి చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, మడిపల్లి మల్లేష్ నాయకులు ఆత్మీయంగా సన్మానించారు. శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సన్మానం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కార్యక్రమంలో మాదిగ మహాశక్తి రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ ప్రాంతాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమాజ అభ్యున్నతికి ఐక్యంగా ముందుకు సాగాలని సమావేశం తీర్మానించింది.

## ఘనంగా పెద్దమ్మతల్లి పట్నాల మహోత్సవం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని అల్లీపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి పట్నాల మహోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని, మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్‌కు ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోదాటి సాయి కిరణ్,పలు గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జూలపల్లిలో ఆత్మీయ సమ్మేళనం!!



జూలపల్లి,ప్రభాతవార్త:

కాలం మారినా, బాధ్యతలు పెరిగినా బాల్య స్నేహంలోని మాధుర్యం ఎప్పటికీ చెరిగిపోదని నిరూపించారు.జూలపల్లి పూర్వ విద్యార్థులు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాయ్స్, గర్ల్స్) 2005 06 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం (రీయూనియన్) ఆదివారం స్థానిక గోల్డెన్ ఫంక్షన్ హాల్లో అత్యంత ఘనంగా నిర్వహించారు.దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఒకే వేదికపైకి చేరిన నాటి క్లాస్‌మేట్స్,తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. జ్ఞాపకాల పల్లకిలా... ఆత్మీయ ఆలింగనాలు!! ఉద్యోగాలు, వ్యాపారాలు, కుటుంబ బాధ్యతలతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన నాటి మిత్రులంతా ఆదివారం ఒకే చోట కలవడంతో ఫంక్షన్ హాల్ అంతా పండగ వాతావరణం సంతరించుకుంది.గుర్తుకొచ్చిన బాల్యం స్కూల్ రోజుల్లోని చిలిపి చేష్టలు, క్లాస్ రూమ్ ముచ్చట్లు,గురువుల బోధనలు,ఆటపాటలను ఒకరికొకరు పంచుకుంటూ నాటి మధుర స్మృతుల్లోకి జారుకున్నారు. భావోద్వేగ క్షణాలు ఇన్నేళ్ల తర్వాత ఒకరినొకరు చూసుకోవడంతో ఆత్మీయ ఆలింగనాలు,ఆనందబాష్పాలతో వాతావరణం ఎమోషనల్‌గా మారింది. సందడిగా వేడుకలు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించిన పూర్వ విద్యార్థులు,పాత పాటలకు నృత్యాలు చేస్తూ, గ్రూప్ ఫొటోలు,సెల్ఫీలతో సందడి చేశారు. స్నేహ బంధం అమూల్యం..! "ఇన్నేళ్ల తర్వాత మా దోస్తులందరినీ ఒకే వేదికపై చూడటం చాలా ఆనందంగా ఉంది.ఉద్యోగ రీత్యా ఎంత ఎత్తుకు ఎదిగినా, స్కూల్ ఫ్రెండ్స్ మధ్య ఉండే ఆప్యాయతే వేరు.ఈ రోజు మా జీవితంలో మరువలేని రోజు" అని పూర్వ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం కేవలం ఒక కలయికలా కాకుండా, నాటి అనుబంధాలను మళ్లీ చిగురింపజేసేలా సాగింది.ఇకపై కూడా ప్రతి ఏటా కలుస్తూ, ఒకరికొకరు అండగా నిలవాలని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సాయం అందించాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. మళ్లీ త్వరలోనే కలుద్దామనే నమ్మకంతో, బరువెక్కిన హృదయాలతో మిత్రులంతా ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు



గోదావరిఖని, ప్రభాతవార్త:

ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని సిపిఐ ఫ్లోర్ లీడర్, 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య కోరారు. పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎల్‌బీనగర్‌లోని సిపిఐ జెండా వద్ద నిర్వహించిన పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాణి, ఆశా కార్యకర్త సరస్వతి, ఆర్పీలు భాగ్య, సరోజ్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**21వ డివిజన్‌లో పల్స్ పోలియో**

ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడాలని 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ కోరారు. ఆదివారం లక్ష్మీపురం పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ మానికేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, "రెండు చుక్కలు-జీవితకాల రక్షణ" అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అలాగే ఇంటింటికీ వచ్చే ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు."ఒక్క బిడ్డ కూడా మిస్ కాకూడదు" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.కార్యక్రమంలో సీహెచ్‌వో పారిజాతం, ఏఎన్ఎం అనూష, బండి సాయి, యాదన్న, పెద్ద మల్లేశం, మహిళా సంఘాల సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రామగుండానికి మరో 25 ఏళ్ల భరోసా

**పాత గనుల స్థానంలో మెగా కోల్‌మైన్ ప్రాజెక్టు**

**315 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు.**

**. రూ.2,194 కోట్లతో అభివృది**

**5,400 మంది ఉద్యోగులకు భద్రత..**

**600 మంది కాంట్రాక్టు సిబ్బందికి ఉపాధి**

**ఎన్టీపీసీకి బొగ్గు సరఫరాకు ఢోకా లేదు**

గోదావరిఖని, ప్రభాతవార్త:





రామగుండం–1 ఏరియాలోని కొన్ని పాత భూగర్భ బొగ్గు గనులు బొగ్గు నిల్వలు తగ్గిపోవడంతో మూతపడే దశకు చేరుకున్నప్పటికీ, మొత్తం రామగుండం ప్రాంతంలో బొగ్గు తవ్వకాలు నిలిచిపోతాయనే ప్రచారానికి సింగరేణి తాజా ప్రణాళికలు పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. బొగ్గు ఉత్పత్తిని దీర్ఘకాలికంగా కొనసాగించడంతో పాటు ఉద్యోగాలను పరిరక్షించే లక్ష్యంతో సంస్థ రూపొందించిన ఖిరామగుండం కోల్‌మైన్ మెగా ప్రాజెక్టుఖి ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు తుది పర్యావరణ అనుమతులు మంజూరు చేయడంతో అమలు ప్రక్రియ వేగం పుంజుకోనుంది. రామగుండం–1 ఏరియాలో దశాబ్దాలుగా బొగ్గు ఉత్పత్తికి వెన్నెముకగా నిలిచిన పలు భూగర్భ గనుల్లో నిల్వలు తగ్గిపోతున్నాయి. జీడీకే10 ఇంక్లైన్, వకీల్‌పల్లి తదితర గనులు తమ ఉత్పత్తి జీవితకాలం చివరి దశకు చేరుతున్నాయి. అయితే పాత గనులను మూసివేయడమే కాకుండా వాటి స్థానంలో ఆధునిక సాంకేతికతతో భారీ స్థాయిలో బొగ్గు ఉత్పత్తి కొనసాగించేలా సింగరేణి సమగ్ర ప్రణాళిక రూపొందించింది. ఇందులో మూడు భూగర్భ గనులు, రెండు ఓపెన్‌కాస్ట్ విస్తరణలను ఒకే యూనిట్‌గా విలీనం చేసి మెగా ప్రాజెక్టుగా అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలో దాదాపు 314.98 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు భూగర్భ సర్వేలు నిర్ధారించాయి. సుమారు రూ.2,194 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు ద్వారా రాబోయే 25 సంవత్సరాల పాటు నిరంతరాయంగా బొగ్గు ఉత్పత్తి కొనసాగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో రామగుండం ప్రాంతంలో బొగ్గు ఉత్పత్తికి దీర్ఘకాలిక స్థిరత్వం లభించనుంది. పాత గనులు మూతపడుతున్న నేపథ్యంలో ఉద్యోగ భద్రతపై కార్మికుల్లో నెలకొన్న ఆందోళనలకు కూడా ఈ ప్రాజెక్టు ఊరటనిస్తోంది. సింగరేణి యాజమాన్యం ప్రకారం, కొత్త ప్రాజెక్టు ద్వారా సుమారు 5,400 మంది శాశ్వత ఉద్యోగులు, 600 మంది కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కొనసాగనుంది. ప్రస్తుతం మూతపడుతున్న గనుల్లో పనిచేస్తున్న సిబ్బందిని దశలవారీగా కొత్త ఓపెన్‌కాస్ట్, ఇతర యూనిట్లకు బదిలీ చేసి సేవలను కొనసాగించేలా కార్యాచరణ రూపొందించారు. దీంతో ఉద్యోగాల కోతకు అవకాశం ఉండదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. రామగుండం ప్రాంత ఆర్థిక వ్యవస్థలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోంది. వేలాది కుటుంబాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా బొగ్గు గనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. కొత్త ప్రాజెక్టు అమలులోకి రావడంతో ఉపాధి అవకాశాలు కొనసాగడమే కాకుండా రవాణా, యంత్రాల నిర్వహణ, కాంట్రాక్టు పనులు, వ్యాపార రంగాలకు కూడా ఊతం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఈ ప్రాజెక్టు కీలక బలంగా మారనుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు, రామగుండంలోని ఎన్టీపీసీ విద్యుత్ కేంద్రానికి బొగ్గు సరఫరాపై వ్యక్తమవుతున్న సందేహాలకు కూడా ఈ ప్రాజెక్టు సమాధానంగా నిలుస్తోంది. రాబోయే దశాబ్దాల్లోనూ అవసరమైన స్థాయిలో బొగ్గు ఉత్పత్తి కొనసాగుతుండటంతో ఎన్టీపీసీతో పాటు ఇతర వినియోగదారులకు సరఫరాలో అంతరాయం ఉండదని అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కూడా ఈ ప్రాజెక్టు వ్యూహాత్మక ప్రాధాన్యం సంతరించుకుంది. మొత్తంగా చూస్తే, రామగుండం–1 ఏరియాలో కొన్ని పాత గనులు మూతపడటం ఒక సహజ ప్రక్రియ మాత్రమేనని, అది మొత్తం బొగ్గు ఉత్పత్తికి ముగింపు కాదని సింగరేణి తాజా ప్రణాళికలు స్పష్టం చేస్తున్నాయి. భారీ బొగ్గు నిల్వలు, కేంద్ర అనుమతులు, వేలాది ఉద్యోగాలకు భరోసా, ఎన్టీపీసీకి నిరంతర బొగ్గు సరఫరా వంటి అంశాలతో ఖిరామగుండం కోల్‌మైన్ మెగా ప్రాజెక్టుఖి రామగుండం ప్రాంత భవిష్యత్తుకు కొత్త దిశను చూపనుందని పరిశ్రమ వర్గాలు విశ్వసిస్తున్నాయి.

## రిక్రియేషన్ క్లబ్ ఈసీ మెంబర్‌గా ప్రవీణ్ కుమార్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో కార్యనిర్వాహక సభ్యుడిగా (ఈసీ మెంబర్) మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సుల్తానాబాద్ రిక్రియేషన్ క్లబ్ ప్రతిష్టాత్మక సంస్థగా గుర్తింపు పొందిందని, సామాజిక సేవా కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. క్లబ్ అభివృద్ధి కోసం, సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏకగ్రీవ ఎన్నికపై క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు

## ఎల్లమ్మ గుడిలో దొంగలు

కాల్వ శ్రీరాంపూర్ . ప్రభాతవా

మ్తుండలంలోని మిర్జాంపేట గ్రామంలో గీతా కార్మికుల ఆరాధ్యదైవ మైన ఎల్లమ్మ తల్లి గుడిలో ఆదివారం దొంగలు పడినట్లు ఆ గ్రామ సర్పంచ్ పోశాల శైలజ సదానందం తెలిపారు. ఎల్లమ్మ తల్లి కి ఉన్న పుస్తెలు, మట్టెలు, దొంగలు ఎత్తుకెళ్లినట్లు సర్పంచి తెలిపారు.

## ఓటర్ సవరణ ప్రక్రియ ప్రారంభం



మంథని రూరల్ ప్రభాతవార్త:

మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని కన్నాల, పందులపల్లి పోలింగ్ బూత్ ల పరిధిలో ఎస్ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఆదివారం ఇంటింటికి తిరిగి ఫారమ్స్ అందించారు. ఓటర్లను కలిసి వారికి ఎమ్యునరేషన్ ఫార్మ్ ఇవ్వడంతోపాటు ఓటరు సవరణ ప్రక్రియ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, బి ఎల్ ఓ లు నాంపల్లి మానస విజయలక్ష్మి, బి ఎల్ ఏ లు కావటి సందీప్ యాదవ్ సర్దార్ పాషా, నాంపల్లి రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## గంగాపురిలో పల్స్ పోలియో విజయవంతం

మంథని ప్రభాతవార్త:

పల్స్ పోలో కార్యక్రమం ఆదివారం మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురిలో విజయవంతమైంది. గంగాపురి ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో 0–5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు . ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అన్నపూర్ణ , ఆశ వర్కర్ వేముల శ్రీదేవి పాల్గొని పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

రామగిరి ప్రభాతవార్త

చిన్నారుల నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలు ఎంతో ముఖ్యమని మండల వైద్యాధికారి ప్రదీప్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమం ఆయా గ్రామ సర్పంచులు ప్రారంభించారు. పన్నూరు గ్రామపంచాయతీ లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని డాక్టర్ ప్రదీప్ కుమార్ సందర్శించి మాట్లాడారు. 05 లోపు వయస్సు గల పిల్లలు మండలంలో 3128, మంది చిన్నారులకు గాను 2995 మందికి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందని దీంతో మండలంలో 95.7 శాతం పూర్తయిందని ఇంకా 133 మంది మిగిలిన చిన్నారులకు సిబ్బంది ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో చుక్కలు వేసి 100 పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించి వారి బంగారు భవిష్యత్తుగా మార్చాలని తల్లిదండ్రులకు సూచించారు.

## పోలియో రహిత సమాజమే మనందరి బాధ్యత

రామగిరి ప్రభాతవార్త

పోలియో రహిత సమాజమే మనందరి బాధ్యత అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దాసరి శివ అన్నారు. రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన స్వర్గీయ శ్రీపాదరావు స్మారక బస్ షెల్టర్ లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి శివ మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులకు పోలియో చుక్కలపై అవగాహన కల్పించారు. పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో టీకాలు వేయించాలని సూచించారు. రద్దీ ఎక్కువగా ఉండే బస్ షెల్టర్ లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్, బొంతల రమేష్, వైద్య సిబ్బంది భరత్, ఉమా దేవేందర్ రెడ్డి, ఆశా భాగ్య తదితరులు పాల్గొన్నారు.



## పోలియో అనే రెండు చుక్కల మందు చిన్నారుల జీవితాంతం రక్షణ కవచం

### 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలోనే 100 పడకల ఆసుపత్రిగా మారుస్తాం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రతి చుక్క ప్రతి చిన్నారికి రక్షణ అని, పోలియో రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రతి తల్లిదండ్రి ఈ పోలియో కార్యక్రమంలో భాగస్వామి కావాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైద్యాధికారులు, స్థానిక నాయకులతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో అనే రెండు చుక్కలు పిల్లలకి జీవితాంతం రక్షణగా నిలుస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో పోలియో చుక్కల కేంద్రాలను అందుబాటులో ఉంచిందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచి పలు పథకాలు సాధించిందని గుర్తు చేశారు. ప్రజలందరూ ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరుతూ, ప్రస్తుతం ఉన్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఆధునీకరణ చేస్తూ త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్, మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్, ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్, స్థానిక కౌన్సిలర్ కొట్టే స్వరూప, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.